విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

బుధవారం 30 అక్టోబరు 2024 8 పేజీలు

వర్క్ ఫుల్...జీతాలు నిల్

- ఆపద్బాంధవుల ఆకలికేకలు
- ఉద్యోగ భద్రతా కరువు
- 108, 104 సిబ్బంది వెతలు

చేస్తున్న చాకిరికి సకాలంలో జీతాలు ఇచ్చి కడుపు కాస్తంత నిండేలా చూడండి మహాప్రభో అని వేడుకుంటున్నారు...108,104 ఉద్యోగులు. గత మూడు మాసాలుగా జీతాలు లేక అల్లాడిపోతున్నాం అంటున్నారు. గత సర్కారుదీ ఇదే తీరు... ఇప్పుడు కూటమి ప్రభుత్వందీ అదే తీరు... పని చేయించుకుంటూ కడుపు మాడ్చడం న్యాయమా....?అని నిలదీస్తున్నారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులలో క్షతగాత్రులను కోరుకున్న ఆసుపత్రికి తరలించడానికి కుయ్...కుయ్.. అని వచ్చే 108,104, వాహనాల సిబ్బంది మాత్రం నెలలు తరబడి జీతాలు లేక కుయ్యో..మొర్రో.. అంటూ విలపిస్తున్నారు.

విశాలాంధ్ర బ్యూరో- ఏలూరు : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం 108 వాహనాలు 50 ఉన్నాయి. వీటిలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు, పైలెట్లు 280 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. 104 వాహనాలు 76 ఉండగా అందులో 170 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్, డ్రైవర్లు పనిచేస్తున్నారు. ఆరోగ్య పరంగా ఏ సమస్య వచ్చినా 108కి కాల్ చేయటం అందరికీ తెలిసిందే. క్షతగాత్రులను తరలిస్తున్న 108 సిబ్బందికి రోగుల దీవెనలు అందుతున్నాయి.. కానీ ప్రభుత్వం మాత్రం జీతాలు ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారు. ఇక 104 సిబ్బంది బాధలు ప్రత్యేకంగా చెప్పే అవసరం లేదు.గత ప్రభుత్వం 108,104 వాహనాలకు సంబంధించిన నిర్వహణ అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీస్ కి అప్పగించింది. ఈ సంస్థ వచ్చినప్పటినుండి అందులో పనిచేసే సిబ్బందికి సకాలంలో ఏనాడు వేతనాలు చెల్లించిన దాఖలాలు లేవు.

అదనపు పని భారం

గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రారంభమైన ఈ 108 వ్యవస్థ క్షతగాత్రులకు ఆరోగ్య అత్యవసర సేవలందిస్తూ వేలాదిమంది ప్రజల ప్రాణాలను కాపాడుతుందనే చెప్పాలి. ఒక్కొక్క వాహనంలో ఒక డ్రైవర్‌తో పాటు రోగులకు సేవలందించడానికి ఒక ఈఎంటి అందుబాటులో ఉంటారు.రెండు షిఫ్ట్ లుగా సిబ్బంది పని చేస్తున్నారు. అంటే ఒక్క వాహనానికి నలుగురు సిబ్బంది పనిచేస్తారు.మొత్తం జిల్లాలో వందకు పైగా కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారు. పని విషయంలో కూడా ప్రభుత్వం వీరిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా ప్రతి వ్యక్తి కొన్నిచోట్ల 24 గంటలూ పని చేస్తున్నారు. వారికి వారాంతపు సెలవులు కూడా సరిగా ఇవ్వడం లేదు. కొన్ని కారణాల చేత విధులలో ▶మిగతా 2లో..

ఉచిత గ్యాస్ సిలిండర్లు

- 31 నుంచి పంపిణీ
- తెల్లరేషన్ కార్డుదారులకు ఏడాదికి ఉచితంగా 3 సిలిండర్లు
- గ్యాస్ ఏజెన్సీలు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలి
- కంట్రోల్ రూమ్ నెం. 7702003584, టోల్ ఫ్రీ నెం. 18004256453

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: జిల్లాలో అక్టోబరు 31 నుండి రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు చేపడుతున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీని సంబంధిత అధికారులు, గ్యాస్ ఏజెన్సీలు పకడ్బందీగా పంపిణీ చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని గౌతమీ సమావేశ మందిరంలో ఉచిత ▶మిగతా 2లో..

గోదావరి పుష్కరాలకు సమగ్ర ప్రణాళిక

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : అఖండ గోదావరి పుష్కరాలు 2027 ను దృష్టిలో పెట్టుకొని జిల్లాను యూనిట్‌గా పరిగణన లోకి తీసుకొని సమగ్ర అభివృద్ధి తో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించినట్టు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో 2027 సంవత్సరం లో నిర్వహించ నున్న గోదావరి పుష్కరములకు సంబంధించి చేపట్టనున్న ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత సమన్వయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, మునిసిపల్ కమీషనర్ కేతాన్ గార్గ్, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముప్పిడి

వెంకటేశ్వరరావు, బత్తుల బలరామ కృష్ణ తో కలసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రానున్న అఖండ గోదావరి పుష్కరాలకు సుమారు 8 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఉత్తర భారతదేశంలో కాశీ పుణ్యక్షేత్రం ఎంత ప్రాసిస్త్యం కలిగి ఉందో, అదే స్థాయి రాజమహేంద్రవరం లోని గోదావరి నది తీరానికి ఉందని ఆయన అన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని మరిన్ని ఘాట్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్టు పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, సెక్యూరిటీ, త్రాగునీరు, అంతర్గత రహదారుల అభివృద్ధి, ప్రస్తుతం ఉన్న ఘాట్స్ లభివృద్ధి తో పాటు నూతనంగా మరికొన్ని ఘాట్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, రాజానగరం ప్రాంతాల్లోని ఘాట్లను అభివృద్ధి చేయాలన్నారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోని టెంపుల్ టూరిజం దృష్టి ▶మిగతా 2లో..

అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు

జేసీ రాహుల్ మీనా

విశాలాంధ్ర - కాకినాడ : తెల్ల రేషన్ కార్డు కలిగిన ఉండి అర్హులైన లబ్ధిదారులందరికీ ఏడాదికి మూడు సిలిండర్లు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా చెప్పారు. ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి ఈ మూడు సిలిండర్లను బుక్ చేసుకున్న వారికి ఆ ఏడాదిలో ఇస్తామని వెల్లడించారు. మంగళవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న వివేకనంద హాలులో జేసీ రాహుల్ మీనా విలేకరుల సమావేశం నిర్వహించి ఉచిత గ్యాస్ సిలిండర్ల విషయాలను వెల్లడించారు. ముందుగా గ్యాస్ బుక్ చేసుకునేటప్పుడు ఏజెన్సీకే ఆ నగదును చెల్లించాలని ఆ తర్వాత వారి నెంబర్కు ఒక మెసేజ్ వస్తుందని పట్టణ ప్రాంతాల్లో ఒకరోజులోను, గ్రామీణ ప్రాంతాల్లో రెండు రోజుల్లోగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తారన్నారు. మంగళవారం నుండి 31 వరకు సిలిండర్ పొందే లబ్ధిదారులు ఆ గ్యాస్ ఏజెన్సీల వద్ద బుక్ చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది నాలుగు నెలలకు ఒకసారి చొప్పున మూడు సిలిండర్లను ఇస్తామన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన

టోల్ ఫ్రీ నెంబర్ 88869 03611 ఫోన్ చేసి తెలుసుకోవాలని కోరారు. ఈ పథకాన్ని వినియోగించుకునేవారు వారి సిలిండర్ను బ్లాక్ మార్కెట్లో అమ్మిన అవతవకలకు పాల్పడిన వారిపై చర్యలు చేపడతామని మీనా తెలిపారు. ఈ సమావేశంలో జేసీ మీనాతో పాటు డీఎస్ఓ ప్రసాద్ పాల్గొన్నారు.

పారదర్శకంగా నైపుణ్యగణన

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: జిల్లా అభివృద్ధిలో నైపుణ్య గణన గణాంకాలు ప్రముఖ పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్య గణన-2024 జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే యువత ఎక్కువగా ఉన్న దేశం భారతదేశం అన్నారు. వీరందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకపోతే సమస్యాత్మకంగా మారే అవకాశం ఉన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా దేశం



తలసరి ఆదాయం పెరగడంతో పాటు, దేశం ఆర్థికంగా బలోపేతం అవు తుంది అన్నారు. నైపుణ్యం అనేది మనం నేర్చుకునే విద్యలో ఒక భాగం అని దానిని ప్రత్యేకంగా విభజించి చూడాల్సిన అవసరం లేదన్నారు. ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ ▶మిగతా 2లో..

సకాలంలో పెన్షన్లు

విశాలాంధ్ర-లింగపాలెం: పెన్షన్లు పంపిణీలో పంచాయతీ, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకొని జాప్యం లేకుండా సకాలంలో వీటిని పెన్షన్ దారులకు ఇవ్వాలని ఎంపీడీవో వాణి ఆదేశించారు. పెన్షన్ పంపిణీదారులకు తహసిల్దార్ నజీమ్, ఎంపీడీవో వాణి అవగాహన సదస్సు నిర్వహించారు. పెన్షన్లు సకాలంలో అందించేందుకు కలెక్టర్ వెట్రి సెల్వి ఇచ్చిన సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని వీరు తెలిపారు. దీపావళి పండుగ రావటంతో పెన్షన్ డబ్బులను ముందుగానే బ్యాంకు నుంచి డ్రా చేసి భద్రంగా ఉంచుకోవా లని అన్నారు. ఒకటవ తేదీన ఉదయం 6 గంటలకు పెన్షన్ పంపిణీ జరగాలని ఎంపీడీవో ఆదేశించారు. కొందరు ఉద్యోగులు పెన్షన్ పంపిణీలో అలస్యం చేస్తున్నా రని ఇకపై అటువంటిది జరిగితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దాదాపుగా ఒక్కరోజులోనే పెన్షన్ పంపిణీ జరగాలని అవి కూడా ఉదయానికల్లా పంపిణీ చేయాలని తెలిపారు. పెన్షన్ పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

వినోద పండుగను విషాదం చేసుకోవద్దు

బాణాసంచా పేల్చే సమయంలో జాగ్రత్తలపై అధికారుల సూచన

విశాలాంధ్ర-లింగపాలెం: బాణాసంచా పేలుళ్ల వల్ల ప్రమాదాలు జరగకుండా నివారించాలని దీనికోసం ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ నజీమ్ తెలిపారు. ప్రమాదాల నివారణపై తహసిల్దార్

అధ్యక్షతన లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో ఎంపీడీవో వాణి, ఎస్సై వెంకన్న, చింతలపూడి ఫైర్ ఆఫీసర్ కోటేశ్వరరావు, విద్యుత్ శాఖ అధికారులు కలిసి పంచాయతీ,రెవెన్యూ కార్యదర్శులకు, సిబ్బందికి, బాణా సంచా పేలుళ్ల సామాగ్రి విక్రయించే వారితో సమీక్ష నిర్వహించారు. కాసేపు ఆనందం కోసం తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రమాదాలు జరిగి తీవ్ర నష్టం జరుగుతుందని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలిపారు.గ్రామాలలో పంచాయతీ,రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. తీసుకోవలసిన జాగ్రత్త లపై అధికారులు వివరించారు. కాలుష్య నివారణకు గ్రామాలలోని ప్రజలు తమ వంతు సహకారం అందించాలని అధికారులు కోరారు. బాణాసంచా కాల్చే సమయంలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినోదంగా జరుపుకునే పండుగ విషాదం కాకూడదని వివరించారు.

ట్రిపుల్ ఐటీలో సింథటిక్ షటిల్ కోర్ట్ ఏర్పాటు

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: ఆర్జీయూకేటీ నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విద్యార్థులకు జిమ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ట్రిపుల్ ఐటీ నిర్దేశకులు ఆచార్య అమరేంద్ర కుమార్ తెలిపారు.

విద్యార్థులలో కొందరికి శిక్షణ ఇప్పించి వారితో మిగతా విద్యార్థులకు జిమ్ శిక్షకులు గా వ్యవహరింప చేస్తున్నామన్నారు. అబ్బాయిలకు, అమ్మాయిలకు వేరు వేరుగా జిమ్ టైమింగ్స్ కేటాయించామన్నారు. అలాగే సింథటిక్ షటిల్ కోర్టులు కూడా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు నిర్దేశకులు తెలిపారు. వీటితోపాటు విద్యార్థుల హాస్టల్ లో బాస్కెట్ బాల్ కోర్టు, షటిల్ కోర్టు, వాలీబాల్ కోర్టు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

దీపావళి పండుగకు 850 ప్రత్యేక రైళ్లు

విశాలాంధ్ర-ఏలూరు : దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా దక్షిణ మధ్య రైల్వే విభాగంలో 850 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే శాఖ ప్రకటించింది. ప్రయాణికుల సౌకర్యం కోసం రైళ్లకు అదనపు భోగీలను జోడించనున్నట్లు అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ , హైదరాబాదు,కాచిగూడ ,విజయవాడ ,గుంటూరు, తిరుపతి వంటి అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో అదనంగా అధికారులు , సిబ్బందిని నియమిస్తున్నారు. అలాగే 14 అదనపు రిజర్వేషన్ టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కూడా అదనపు సిబ్బందితో ప్రత్యేక చర్యలు చేపడుతోంది.

నైపుణ్యగణన

(1వ పేజీ తరువాయి)

ఎంతోమంది తల్లులు చిన్నతనంలోనే తమ పిల్లలను వదిలి దేశం వదిలి వెళ్తున్నారని, మన దేశంలోనే ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఇటువంటి నైపుణ్యాభివృద్ధి గణాంకాలు ద్వారా వాటిని సరైన మార్గంలో అవసరమైన వారికి వినియోగించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ రోజు జిల్లా స్థాయి శిక్షణ తీసుకున్న వారు రేపు మండల స్థాయిలో, మున్సిపల్ స్థాయిలో మిగతా సచివాలయ సిబ్బందికి, ఎంపీడీవో మరియు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించాలని తెలియజేశారు. శిక్షణ అనంతరం సచివాలయ సిబ్బందికి క్లస్టర్ మ్యాపింగ్ చేసి, నవంబర్ మొదటివారం స్కిల్ సెన్సెస్ ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు.

కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పిడి ఎం.ఎస్.ఎస్ వేణుగోపాల్, జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి లోకమాన్, జిల్లా ఉపాధి అధికారి వరలక్ష్మి, ద్వామా పిడి డాక్టర్ కెసిహెచ్ అప్పారావు, ఏపీఎస్ఎస్‌సి డిస్ట్రిక్ కోఆర్డినేటర్ ఏ.అక్షయ తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్లు

(1వ పేజీ తరువాయి)

గ్యాస్ సిలిండర్ల బుకింగ్ పంపిణీ ప్రక్రియపై సంబంధిత అధికారులు, గ్యాస్ ఏజెన్సీలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో ఏజెన్సీలు, అధికారులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాస్థాయిలో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం. 7702003584 మరియు టోల్ ఫ్రీ నెం. 18004256453కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చునన్నారు. ఈ పథకంకింద ఈనెల 31 నుండి2025 మార్చి నెలాఖరు వరకు సిలిండర్ బుక్ చేసుకునే వారికి సిలిండర్ ఉచితంగా వస్తుందన్నారు. ముందుగా గ్యాస్ లబ్ధిదారులు డబ్బులు చెల్లించాలని తరువాత అతని బ్యాంక్ అకౌంట్ కి గ్యాస్ అమౌంట్ జమ అవుతుందన్నారు. ఈ సమావేశంలో హెచ్ పిసిఎల్ అధికారి వెంకటేశ్వర్లు, డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్. రాజు, ఎంఎస్ఓ ప్రతాప్ రెడ్డి, జిల్లాలోని హెచ్ పి గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ప్రణాళిక

(1వ పేజీ తరువాయి)

సారించాలన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని కోర్ ప్లాన్ ను సిద్ధం చేశామన్నారు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఘాటుల్లోకి భక్తులు రాకపోకలు సంబంధించి విడివిడిగా మార్గాలను ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ నగరంలోని రహదారుల విస్తీర్ణ, ట్రాఫిక్ నియంత్రణ, రహదారులు, డ్రైనేజీ అభివృద్ధి వంటి అంశాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోదావరి పుష్కరాలకు కొవ్వూరు గోష్పాదాల ఘాట్ అత్యంత ప్రాధాన్యత కలిగిందని ఈ ఘాటుకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ సీతానగరంలోని ముని కోడలి ఘాట్ ను దేవాన్ష్ ఘాట్ గా చంద్రబాబు నాయుడు నామకరణం చేశారన్నారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, మునిసిపల్ కమీషనర్ కేతన్ గార్గ్, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల బలరామ కృష్ణ, ఆర్ డి ఒ లు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, టూరిజం ఆర్డి వి. స్వామి నాయుడు, డీఎస్పీ లు దేవ కుమార్, భవ్య కిషోర్, ఆర్ ఎం సి అధికారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీతాలు నిల్

(1వ పేజీ తరువాయి)

నుండి తొలగింపబడిన డ్రైవర్ల స్థానంలో కొత్త వారిని నియమించకపోగా వారి పని కూడా మిగతా డ్రైవర్లు చేయాల్సి వస్తుంది. విరామం లేకుండా ఒకే వ్యక్తి ఇలా విధులు నిర్వర్తిస్తే విధి నిర్వహణలో నిద్రపోయే ప్రమాదం ఉంది. ఒక క్షణం ఆదమరిస్తే ఏమవుతుందో అర్థం చేసుకోవాలి. మరోవైపు 108 వాహనాలను సరైన ఫిట్నెస్ కూడా లేకుండానే నడుపుతున్నారు. బీమా కాలం తీరి పోయినా... ఇన్సూరెన్స్ చెల్లించ కుండానే వాహనాలను నడిపిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మళ్ళీ సమ్మె చేయాల్సి వస్తుందని ఉద్యోగులు అనుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

వైసీపీ ప్రభుత్వ హయాంలో అలా...

వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న నాటికి రాష్ట్రంలో ఉన్న 108 వాహనాల సంఖ్యను పెంచారు. తమకు ఉద్యోగ భద్రత లభిస్తుందని, ప్రతినెలా జీతాలు చక్కగా వేస్తారని ఉద్యోగులు భావించారు. కానీ వారి ఆశలన్నీ అడియాసలు అయ్యాయి. జగన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కూడా మూడు నెలలకు ఒకసారి మాత్రమే సిబ్బందికి జీతాలు చెల్లించారు. జీతం వస్తుందో..! అసలు రాదో..! తెలియక నానా అవస్థలు పడ్డారు. తమ డిమాండ్లు నెరవేర్చమని, కనీస వేతనం కొరకు,ఉద్యోగ భద్రత కొరకు సమ్మె కూడా చేశారు. అయినప్పటికీ ప్రతిఫలం లేకుండా పోయింది.ఏదో ఒక సంస్థ ద్వారా ప్రభుత్వం వీరికి జీతాలు చెల్లించడమే తప్ప డైరెక్టుగా వీరికి జీతాలు రాని పరిస్థితి ఎప్పటినుండో నెలకొన్నది.

టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇలా...

2014 నుండి 2019 వరకు అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలో 108 సేవలుకుంటు పడ్డాయి. చాలా చోట్ల అంబులెన్స్ లు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. కనీసం వాహనాలకు ఇంధనం లేని పరిస్థితులు కూడా నాడు నెలకొన్నాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా అదే తీరు కొనసాగుతుంది. ఉద్యోగులకు సరైన జీతాలు లేక విల విలలాడిపోతున్నారు.పేరుకే ఉద్యోగులు. జీతం మాత్రం తీసుకోవడం లేదు.పర్యవసానంగా బతక దానికి అధిక వడ్డీకి అప్పులు తెచ్చి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వడ్డీలు కట్టడానికే వచ్చిన జీతం సరిపోతుందని వాపోతున్నారు. సిబ్బంది ప్రతినెల సమయానికి అద్దె చెల్లించడం, ఈఎంఐ వంటి వాటిని కట్టే సిబ్బంది మరింత ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి 108,104 సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించాలని కోరుతున్నారు.

1న పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పింఛను పథకం నవంబర్ నెల పింఛన్ చెల్లింపులు ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 1 వ తేదీ ఉదయం 6.00 గంటలకు ప్రారంభమవుతుందని, నవంబరు 1వ తేదీ శుక్రవారం పింఛన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి నవంబరు 2వ తేదీన పంపిణీ చేస్తామని డిఆర్‌డిఏ పిడి డా.ఆర్. విజయరాజు తెలిపారు. కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాల మేరకు జిల్లాలో నవంబర్ నెలలో 2,63,768 మంది పింఛనుదారులకు 112.74 కోట్ల రూపాయలు పంపిణీ చేయవలసి ఉండగా నవంబరు 1వ తేదీన 100 శాతం పింఛన్లు పంపిణీ పూర్తిచేసేలా అధికారులు అందరూ పనిచేయాలన్నారు. జిల్లాలో నవంబర్ నెల పింఛన్లు నవంబరు 1న ఇస్తున్న విషయాన్ని ప్రతి పింఛనుదారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని పేర్కొన్నారు.

నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో సంతృప్తి కలుగుతుందని, స్పందన ఆర్గనైజేషన్, డైరెక్టర్ కొడమంచిలి జితేంద్ర కుమార్ పేర్కొన్నారు. మండలంలో పొంగుటూరు

గ్రామ శివారు మాటూరు ఫంక్షన్ హాల్ వద్ద మంగళవారం స్పందన ఆర్గనైజేషన్ సెక్రటరీ కొడమంచిలి మణమ్మ అధ్యక్షతన 300 మంది నిరుపేదలకు బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. తల్లిదండ్రులు లేని 100 మంది చిన్నారులకు బ్యాగులు ,పుస్తకాలు, డ్రై ఫ్రూట్స్, అందజేశారు. 100 మంది వితంతువులకు నిత్యవసర సరుకులను అందజేశారు. 100 మంది వికలాంగులకు బియ్యం, నిత్యవసర సరుకులు, దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ డైరెక్టర్ జితేంద్ర కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

వసతిగృహ మరమ్మతులకు ప్రతిపాదనలు

విశాలాంధ్ర-ఏలూరు: జంగారెడ్డిగూడెం ప్రభుత్వ బి.సి. బాలుర వసతిగృహం మరమ్మతులు చేపట్టేందుకు రూ. 17 లక్షల అంచనాతో ఏపిఇడబ్ల్యూఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి తెలిపారు. ప్రస్తుతం భవనంలో మొత్తం 9 గదులలో విద్యార్థులకు వసతి కల్పించినట్టు తెలిపారు. మొత్తం 10 మరుగుదొడ్లు హాస్టల్‌లో విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. కొత్త ట్రంకు పెట్టెల కొరకు ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా **Hon'ble the special Judge for speedy Trial of offences under protection of children for sexual offence act court** విజయవాడ వారి **SC No.68/2019, CR No.523/2014, U/S 12 of POCSO** పటమట **P.S.** కేసులో ముద్దాయి అయిన **పసుపులేటి పవన్ @ పండు,** తండ్రి **వెంకటేశ్వరరావు,** వయస్సు 26సం॥లు, కాపు, పడమర స్ట్రీట్, గాంధీగ్రౌండ్స్, ఏలూరు అనువారు **Hon'ble Court** నందు వాయిదాలకు హాజరు అగుటకు విఫలం అయినందున సదరు ముద్దాయిని కోర్టువారు ప్రకటించబడిన నేరస్థుడిగా పరిగణించినారు. కావున నెలరోజుల లోపు కోర్టుకు గాని లేదా పటమట **P.S.**కు గాని లొంగిపోవలసిందిగా తెలియపర్చటమైనది. మరియు సదరు ముద్దాయి ఆచూకీ తెలిసిన వారు పటమట P.S. నందు SHO గారికి తెలపరచవలసిందిగా కోరడమైనది.

Station House Officer
Patamata P.S.
Cell : 9440627036, 7794897770

పట్టభద్రుల ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కైకలూరు : త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియో గించుకునేం దుకు పట్టభద్రు లంతా ఓటర్లుగా నమోదు కావాలని మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు అన్నారు. స్థానిక ఎమ్మీఓ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం ఎండీఓ రెడ్డిబత్తుల ఫణీంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కమ్మిలి విఠల్‌రావు మాట్లాడుతూ ఓటు నమోదుపై అవగాహన కలిగించారు. ప్రాధాన్యతా ఓటు వినియోగంపైనా అవగాహన కల్పించారు. ఓటు వేసే విధానం తెలియక చాలామంది ఓట్లు చెల్లకుండా పోతున్నాయన్నారు. ఆధార్, ఓటరు ఐడి,డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్స్,అటెస్టడ్ జిరాక్స్ కాపీలు, పాస్పోర్టు సైజు ఫోటోలు ధరఖాస్తుకు జతపరిచి ఆఫ్లైన్లో తహసీల్దారు కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చున్నారు.ప్రాధాన్యతా ఓటు వినియోగంపైనా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఎంపిపి అడివి కృష్ణ, ఎండీఓ దొడ్డా రామారావు తదితరులు పాల్గొన్నారు

నాయి బ్రాహ్మణులను ఆదుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: తరతరాల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ ఆలయాల్లో, సామాజిక సేవా కార్యక్రమాల్లో సేవలందిస్తున్న చేతివృత్తులు చేసుకుంటున్న నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం అండగా నిలవాలని జిల్లా రిజిస్ట్రార్ లంక వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఆయుర్వేద వైద్య మూలపురుషులు ధన్వంతరి జయంతి ఉత్సవాలు భీమవరం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం, మంగళ వాయిద్య కళాకారుల సంఘం, నాయి బ్రాహ్మణ ఉద్యోగ సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భీమవరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మల్లువలస శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రిజిస్టర్ మాట్లాడుతూ పురాతన కాలంలో వైద్య సదుపాయాలు లేని సమయంలో నాయి బ్రాహ్మణులు ఆయుర్వేద వైద్యులుగా గ్రామీణ ప్రజలకు నాటి పాలకులకు సేవలందించారని గుర్తు చేశారు. తరతరాల చరిత్రకు సాక్షిగా నిలుస్తున్న వృత్తిదారు లను వాయిద్య కళాకారులను ప్రభుత్వం ఆలయాల్లో పాలక మండలిలో స్థానం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులు గోరంట్ల మహేష్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భీమవరం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మల్లువలస రఘుబాబు, మంగళ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులు తాడి మావుళ్ళు, వేపాడ పెద్దిరాజు, మల్లువలస మావుళ్ళు, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి.సత్యనారాయణ, కార్యదర్శి సిహెచ్ బంగారరావు, పి.వి.సత్యనారాయణ, సిహెచ్ లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

షర్మిలపై విమర్శలు దారుణం

విశాలాంధ్ర -భీమవరం: పిసిసి అధ్యక్షులు షర్మిల మీద విమర్శలు చేస్తే ప్రతి విమర్శలు తప్పవని కాంగ్రెస్ పార్టీ భీమవరం కన్వీనర్ అంకెం సీతారామ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన భీమవరంలో ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అనుచరులు గత వారం రోజుల నుండి సాక్షి మీడియా , వైఎస్సార్ సోషల్ మీడియా వేదికగా షర్మిల మీద అసత్య ఆరోపణలు చేస్తూ వాస్తవాలను వక్రీకరిస్తున్నారని, జుగుప్సాకరమైన పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. షర్మిల అండగా కాంగ్రెస్ పార్టీ ఉందని, కాంగ్రెస్ శ్రేణుల నైతిక మద్దతు ఉందన్నారు.

దళితుల భూములను ఆన్‌లైన్ చేయండి

పంగిడిగూడెం రెవెన్యూ సదస్సులో సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: పంగిడి గూడెం గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ఆ గ్రామ దళితుల భూములను ఆన్ లైన్ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు మాట్లాడుతూ పంగిడిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 247,224,196,215/4 లో భూమి లేని నిరుపేదలకు ఒక్కొక్కరికి 40 సెంట్లు చొప్పున ప్రభుత్వం పట్టాలిచ్చిందని, పాస్ పుస్తకాలు కూడా అప్పటి అధికారులు ఇచ్చా రన్నారు. ఆ భూమిని ఆన్లైన్లో లేకపోవడం వల్ల ప్రభుత్వం నుండి వచ్చే సదుపాయాలు ఏమి నిరుపేదలకు అందడం లేదని , ఆన్లైన్ చేయటానికి అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారో తెలియటం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు పేదలకు పంపిణీ చేసి పాస్ పుస్తకాలు ఇచ్చిన భూములను ఆన్ లైన్ చేసి దళితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణంలో సర్వే నెంబర్ 247లో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం

చెల్లించలేదని, వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, రోడ్డు నిర్మాణంలో వ్యవసాయ బోర్లు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే బోర్లు వేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు, ద్వారకా తిరుమల మండల సిపిఐ కార్యదర్శి గొలిమే బాలయేసు, మండల కమిటీ సభ్యులు తాళ్ళూరు నాగరాజు,గుదే ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

యాక్ట్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే చంటి

విశాలాంధ్ర - ప్రతినిధి ఏలూరు: వినియోగదారులకు మెరుగైన సేవలందించ డంతో పాటు సమాజ సేవా కాంక్షను ఒక్కతాటిపైకి తెచ్చి యాక్ట్ సంస్థ ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించారు. కేబుల్, ఇంటర్నెట్ రంగాల్లో దేశస్థాయిలో తన పేరును సుస్థిరం చేసుకున్న యాక్ట్ సంస్థ అదేస్థాయిలో సమాజ సేవల్లో కూడా విశేష కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. ఇదే క్రమంలో ఏలూరులోని జిల్లా సర్వజనాసుపత్రికి రోగుల సౌకర్యార్థం పడకలు అందించే విషయాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి యాక్ట్ సంస్థ యాజమాన్యం దృష్టికి తీసుకురాగా తక్షణం స్పందించిన యాక్ట్ డిజిటల్ హోమ్ ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ దాదాపు 125 పడకలను అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసి వాటిని అందజేసింది. ఈ పడకలను ఏలూరు సర్వజనాసుపత్రిలో మంగళవారం ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో కలిసి ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించి, ఆసుపత్రి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ జిల్లా సర్వజనాసుపత్రిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నదే తన ఆకాంక్ష అని వెల్లడించారు. తాను అడిగిన వెంటనే తక్షణం స్పందించి సుమారు 15లక్షల రూపాయల విలువైన 25 ఎమర్జెన్సీ పడకలను, 100 సాధారణ పడకలను రోగుల సౌకర్యార్థం అందించడం అభినందనీయమన్నారు. మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు యాక్ట్ నిర్వహించాలని ఆకాంక్షించారు. యాక్ట్ ఆపరేషన్స్ హెడ్ బి.వి. సుబ్బారావు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు. యాక్ట్ ప్రతినిధులను ముఖ్య అతిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్మెమ్మార్ పెదబాబు, నాయకులు పూజారి నిరంజన్, బెల్లపుకొండ కిషోర్, త్రిపర్ణ రాజేష్, ప్రభుత్వాసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ సిహెచ్ దుర్గాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి ఉపన్యాసం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర విభాగం, తృతీయ సంవత్సర విద్యార్థుల కోసం గెస్ట్ లెక్చర్ (అతిథి ఉపన్యాసము)ను మంగళవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మలకుమారి తెలిపారు. ఈ కార్యక్రమానికి భీమవరం డిఎన్ఆర్ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎమ్.వి.ఎస్. ప్రసాద్ వక్తగా హాజరయ్యారు. స్పెక్ట్రోస్కోపీ అనే అంశంపై ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులను అధునాతన అంశా లపై అవగాహన పెంచుకునేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళా శాల వైస్ ప్రిన్సిపాల్ భౌతిక శాస్త్ర విభాగాధిపతి పి. మధురాజు భౌతిక శాస్త్ర అధ్యాపకులు కె.వి. గణేష్ కుమార్ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Natarajan Shanmuga Gani (Old Name), S/o. Maharajapuram Saravanan Ramasamy, R/O- D.No: 24A-12-8/2, Srinadhuni Street, Ashoknagar, Eluru-534002, A.P. India. I Changed my name to **Natarajan Shunmugakani** (New Name) Hence forth I will be known as **NATARAJAN SHUNMUGAKANI**

వరద బాధితులకు కోటి సాయం

విశాలాంధ్ర-భీమవరం: విజయవాడ వరదల్లో నిరాశ్రయు లైన లక్షన్నర మంది బాధితులను ఆదుకునేందుకు భీమవరం నియోజకవర్గం నుంచి అందిన 97,52,780 నగదును ముఖ్యమంత్రి చంద్రబాబుకు అమరావతిలో అందచేస్తామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో దాతలు చెక్కులు, నగదు రూపంలో తనకు స్వయంగా కలసి విరాళంగా అందించారని వివరించారు. తాను దీపావళి పండుగ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబుకు సహాయ నిధిని అందజేస్తామని ఎమ్మెల్యే అన్నారు. భీమవరంకు చెందిన విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలెక్టర్ ద్వారా, డైరెక్ట్ సీఎం ను కలసి కోటాది రూపాయలు సహాయనిధి కి విరాళాలు అందజేశారని ప్రశంసించారు. దాతలు ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు. కార్యక్ర మంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

టపాసులు తయారు చేస్తున్న వారిపై కేసు నమోదు

విశాలాంధ్ర - కలిదిండి: ఎటువంటి అనుమతులు లేకుండా దీపావళి మందుగుండు సామాగ్రితో టపాకాయలు తయారు చేస్తున్న ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి. వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం మండలంలోని కోరుకొల్లు గ్రామంలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా మందుగుండు సామాగ్రి తయారు చేస్తున్నారని సమాచారంతో సిబ్బందితో వెళ్లి పరిశీలించి చెన్నం శెట్టి సత్యనారాయణ, చలమల శెట్టి సతీష్ మందుగుండు సామాగ్రితో తయారుచేసిన తాటాకు టపాకా యలను స్వాధీనపరచుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా మందు గొండి సామగ్రి, ఫైర్ క్రాకర్స్ తయారుచేసిన, నిల్వచేసిన లైసెన్స్ లేకుండా అమ్మకాలు జరిపిన వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటేశ్వరరావు హెచ్చరించారు.

అంబేద్కర్ ఆలోచనలపై సదస్సు



విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వర్గాల వారికి మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఈనెల 31వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు క్రీస్తు సంఘం చర్చ్ బిల్డింగ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనపై సదస్సు నిర్వహిస్తు న్నట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బొగ్గవరపు బాబురావు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రధాన వక్త, చరిత్రకారులు బొనిగల రామారావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ, ఎస్టీ. జేఏసీ చైర్మన్ చాగంటి సంజీవరావు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ఎ. రవికుమార్, విద్యావేత్త అలుగు ఆనంద శేఖర్, దళిత ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కాపు దాసి రవికుమార్, అంబేద్కర్ రీస్ట్ ఎలికపాటి విజయ్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు సొబ్బన మోహన్, కె.వి.పి.ఎస్.జిల్లా అధ్యక్షులు అందుగుల ఫ్రాన్సిస్ విచ్చేస్తున్నా రని ఈ సదస్సును మైనార్టీ వర్గాల వారు విజయవంతం చేయాలని బాబురావు పేర్కొన్నారు.

CHANGE OF NAME

I, **Ghanta Sandhya Rani,** W/o. Ghanta Rama Achyutharamayya, residing at D.No 1-119/1, Kamma Bazar, Venkatakrishnapuram, Eluru District. Changing my name from **Ganta Sandhya Rani (Old Name)** to **Ghanta Sandhya Rani (New Name)**, Hence forth I am being called as **Ghanta Sandhya Rani (New name).** For all purposes.

మానవత్వంతో స్పందించిన మంత్రి పార్థసారధి

- మృతుల కుటుంబానికి అన్ని విధాల అండ
- ఘటన రోజే మట్టి ఖర్చుల నిమిత్తం మృతుల కుటుంబానికి దక్కిన తక్షణ సహాయం
- మరో రూ.2.50 లక్షల చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - నూజివీడు: ఏలూరు జిల్లా నూజివీడు మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు భార్యాభర్తలు మరణించిన ఘటనలో మృతుల కుటుంబ సభ్యులకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి చొరవతో 24 గంటల వ్యవధిలోనే విజయ డైరీ సంస్థ ద్వారా రూ.2.50 లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలబడటం పట్ల బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పార్థ సారథి కృతజ్ఞతలు తెలిపారు. పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొండా రామారావు, ప్రశాంతి దంపతులు తమ పశువులను నీటి కోసం శనివారం సమీప చెరువులోకి తీసుకు వెళ్ళగా, వాటి కోసం చెరువులోకి దిగి భార్యా భర్తలు ప్రమాద వశాత్తు మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి వెంటనే రూ. 25వేలను మట్టి ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి మంత్రి వ్యక్తిగతంగా అందించేలా ఏర్పాటు చేసి అండగా నిలిచారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే విజయ డైరీ సంస్థ ద్వారా మరో రూ. 2.50.లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడంతో మృతుల కుటుంబ సభ్యులు వారి బంధువులు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చందు, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానం పక్కన చెత్తను తొలగించండి

విశాలాంధ్ర - కైకలూరు : డ్రైనేజీ పూడికతో స్మశానం చెరువుల మారుతోందని, వెంటనే డంపింగ్ పనులు నిలుపుదల చేయాలని నియోజకవర్గంల్లోని ఎస్సీ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ

కైకలూరు కరకట్టలో జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా కైకలూరు అధికారులు యుద్ధప్రాతిపదికన చేస్తోన్న డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ పనులు ఎలా చేపడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పట్ల చిన్న చూపు చూస్తే సహించేది లేదని అన్నారు. దళితుల ఆత్మగౌరవంతో అధికారులు,పంచాయతీ సిబ్బంది ఆటలు ఆడటం సరికాదని అన్నారు. ప్రభుత్వ పరిపాలన చట్టాలతో సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్న కైకలూరు అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత స్మశానవాటిక, కరకట్ట ప్రజలకు ముంపు ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉన్న డ్రైనేజీ పూడిక పనులు వెంటనే నిలిపివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అధికారులు స్పందించకపోతే పోరా టాలు చేసేందుకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీరాబత్తిన సుధ,కురెళ్ల కిషోర్,ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కైకరంలో జిల్లా స్థాయి ఖోఖో పోటీలు

విశాలాంధ్ర - ఉంగుటూరు : చదువుతోపాటు క్రీడారంగంలో రాణిస్తేనే ఉన్నత శిఖరాలకు వెళ్తారని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉంగుటూరు మండలం కైకరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కైకరం హై స్కూల్లో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఖో ఖో బాల,బాలికల ఎంపికలు మంగళవారం పండుగ వాతావరణం లో జరిగాయి. ఖోఖో బాలబాలికల ఎంపికలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా , 15 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి క్రీడాకారులు, క్రీడాకారిణులు 700 మంది, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారని ఆర్గనైజింగ్ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు గుళ్ళ ప్రసాద్ రావు గారు ,ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగ సుధ తెలిపారు .

నిర్వాసితులకు న్యాయం చేయండి

కమిషనర్‌కు వినతి

విశాలాంధ్ర - వేలేరుపాడు : పోలవరం ప్రాజెక్టు వలన నష్టపోతున్న నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేయమని స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ రాంసుందర్ రెడ్డిని సిపిఐ, జనసేన, బీజేపీ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల నాయకులు మంగళ వారం విజయవాడ ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం ఎంతో త్యాగం చేస్తున్న నిర్వాసితులకు అందవలసిన నష్టపరిహారం విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. సర్వేల పేరుతో న్యాయ పరంగా రావలసిన ప్యాకేజీలు రాకుండా పేర్లు తొలగిస్తూ నిర్వాసితుల్లో ఆందోళన కలిగిస్తున్నారన్నారు. తట్టూరుగొమ్ము గ్రామ పంచాయితీలోని జగన్నాధపురం గ్రామంలో 2017లోనే సర్వే చేసి డాక్యుమెంటేషన్ చేసి 2019 లో గ్రామ సభ పెట్టి 335 కట్టడాలకు అవార్డు పాస్ చేసి వాటి యజమానుల దగ్గర సంతకాలు తీసుకున్నారని తెలిపారు. అలా మంజూరైన కట్టడాల్లో ఇప్పుడు విడుదల చేసిన జాబితాలో 140 కుటుంబాల కట్టడాలు లేకుండా పోయాయన్నారు. అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ కట్టడాలు కనబడు తున్న వారి పేర్లు ఎందుకు తొలగించారో తెలియని పరిస్థితి ఉందన్నారు. సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితుల విషయంలో ఈ ఒక్క కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాలని, జగన్నాధపురంలో తొలగించిన 140 ఇళ్లకు మళ్ళీ ఆమోదం తెలిపి అవార్డు పాస్ చెయ్యాలని, మండలంలో ప్రతీ గ్రామ సచివాలయంలో అవార్డు పాస్ చేసిన లిస్టును అందుబాటులో పెట్టాలని, ఇంటివిలువలు తక్కువ పద్ధాయని 2019లో దరఖాస్తు చేసిన వాటిని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బాడిశ రాము, జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, కార్యదర్శి కొవ్వాల క్రాంతి కుమార్ బీజేపీ మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు, సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిలుగుమిల్లి మండల కార్యదర్శి కట్టమ్ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

హత్యా..ఆత్మహత్యా ?..

- యువకుడు అనుమానాస్పద మృతి
- పొలంలో పడి ఉన్న మృతదేహం, ఒంటిపై గాయాలు

విశాలాంధ్ర -కుక్కునూరు: మండలంలో సీతారామనగరంలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసు కుంది. మృతిపై భిన్న కథనాలు వ్యక్తమవుతు న్నాయి. ఎస్.ఐ. రామకృష్ణ వెల్లడించిన వివరాల ప్రకారం.. సీతారామనగరానికి చెందిన బొల్ల సంతోష్ (25) అనే యువకుడు వ్యవసాయం చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉన్నట్టు తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం గ్రామం బయట ఉన్న ఓ పొలంలో సంతోష్ విగత జీవిగా పడి ఉన్నాడని పేర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకున్నట్టు తెలిపారు. మృతుని ఒంటిపై అక్కడక్కడ గాయాలు ఉన్నాయని, దీంతో సంతోష్ మృతిపై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్టు ఎస్.ఐ. అన్నారు. సంతోష్ ను ఎవరైనా హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు భావిస్తున్నట్టు పేర్కొన్నారు. మరో వైపు పాయిజన్ తీసుకుని అఘాయిత్యానికి పాల్పడి ఉంటాడన్న అనుమా నాలు కూడా వినిపిస్తున్నాయని తెలిపారు. కాగా మృతుడు అవివాహితుడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కుక్కునూరు ఎస్.ఐ. రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాత రికార్డుల ప్రకారం భూములు నమోదు చేయాలి

విశాలాంధ్ర- ఉండి : గత ప్రభుత్వం డ్రోన్ సర్వే తప్పులు తడకగా ఉన్నందున ప్రస్తుత రీ సర్వేను రద్దుచేసి పాత రెవెన్యూ రికార్డుల ప్రకారం రైతుల భూ సరిహద్దులను నిర్ణయించాలని ఎండగండి రైతులు పెనుమత్స వెంకట గోపాలకృష్ణం రాజు, కిలారి తవిటి నాయుడు మరి కొంతమంది రైతులు డిమాండ్ చేశారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రీ సర్వే గ్రామసభ సర్వేయరు రత్నమాల అధ్యక్షతన మంగళవారం జరిగింది. తప్పుల తడక రీసర్వే మాకొద్దు, పాత రెవెన్యూ రికార్డుల సరిహద్దులే కావాలని పెద్ద ఎత్తున రైతులు నినదించారు. గ్రామ సభను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణన్ రాజు, తవిటి నాయుడు మాట్లాడుతూ డ్రోన్ సర్వే తప్పుల తడకగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దాని వలన కుటుంబ స్థిరాస్తులు తగ్గిపోయాయని పేర్కొన్నారు. లక్షల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. పాత పట్టా నెంబర్ కు అదనంగా ఎల్పీ నెంబర్ కేటాయించిన నేపథ్యంలో అధిక శాతం జాయింట్ నెంబర్ లోనికి వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా బ్యాంకుల రుణాలు విషయంలో క్రయవిక్రయాల విషయంలో నానా అవస్థలు పడుతున్నా మన్నారు. పాత విధానాన్ని కొనసాగించా లని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

సాగు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలి

విశాలాంధ్ర-టి నరసాపురం : రైతులు సాగు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచాలని చింతలపూడి వ్యవసాయ సంచాలకులు బి. నాగకుమార్ తెలిపారు. టి నరసాపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం

పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయన పురుగు మందులకు బదులుగా ప్రకృతిలో లభించే తూటి కాడ కషాయాన్ని పిచికారి చేయడం ద్వారా దోమ పోటును నివారించ వచ్చు అన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి బి. సుమలత మాట్లాడుతూ ప్రతి పంటను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని, కౌలు రైతు కార్డులు తీసుకోవాలని, భూసార పరీక్ష ఫలితాలు, మట్టి సేకరణ, ధాన్యం కొనుగోలు కేంద్రం వంటి సౌకర్యాలు వివరించారు. పొగాకుకు బదులు మొక్కజొన్న సాగు చేపట్టా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖఅధికారి కె కోటేశ్వరరావు, సర్పంచ్ మోదుగు సునంద, ఎంపిటిసి నార్లపాటి వెంకటేశ్వరరావు, కొల్లి రమేష్, కొండపల్లి రవి, కొరివి శ్రీకాంత్, పందూరి పోతురాజు, రైతు సేవా కేంద్రం సిబ్బంది కె నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

లైసెన్సులు లేకుండా బాణాసంచా షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - గణపవరం: లైసెన్సులు లేకుండా బాణాసంచి షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నిడమర్రు సీఐ ఎం.వి సుభాష్ అన్నారు. మంగళవారం గణపవరం సిఐ కార్యాలయంలో మాట్లాడుతూ దీపావళి పండుగను జాగ్రత్తగా జరుపుకోవాలని నాణ్యతలేని దీపావళి సామాన్లు కొనుగోలు చేయరాదని దాని ద్వారా ప్రమాదం కొని తెచ్చుకోవద్దని అన్నారు. దీపావళి మందులు కాల్చేటప్పుడు పిల్లల వద్ద తల్లిదండ్రులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. జాగ్రత్తగా దీపావళి పండుగను జరుపుకోవాలని తెలిపారు. మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఇప్పటివరకు మద్యం బెల్ట్ షాపులు పై 9 కేసులు నమోదు నమోదు చేసినట్లు తెలిపారు.

డీఎన్నార్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -భీమవరం: తణుకు ఎస్.కె.ఎస్.డి మహిళా కళాశాలలో జరిగిన జిల్లా యువజనోత్సవాల్లో తమ విద్యార్థులు కరగం అనే నృత్య ఘంటికలో ప్రథమ బహుమతిని, వ్యక్తిగత

నృత్య ఘంటికలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారని డిఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డీఎన్నార్ విద్యా సంస్థల అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహరాజు, సెక్రటరీ కరెస్పాండెంట్ గాదిరాజు బాబు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పి.రామకృష్ణం రాజు ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషారాణి, ఫైన్ ఆర్ట్స్ కన్వీనర్ భవాని ,కెమిస్ట్రీ విభాగ అధిపతి యస్.అనిల్ దేవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా బీసీ కులగణన చేయాలి

విశాలాంధ్ర - మొగల్తూరు : బీసీ కులాల్లో అన్ని కులాలకు సంబంధించిన కుల గణన జరగాలని బీసీ ప్రజా సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు గుడూరి వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం మొగల్తూరులో నిర్వహించిన బీసీ ప్రజా సంక్షేమ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీహార్ రాష్ట్రం వలే అన్ని రాష్ట్రాల్లోనూ బీసీల్లో కులాల వారిగా కుల గణన జరపాలన్నారు. తెలంగాణా ప్రభుత్వం అక్కడ హైకోర్టు ఆదేశాలతో మూడు నెలల్లో బీసీల్లోని కుల గణన చేపట్టిందని ఆంధ్రప్రదేశ్లోనూ బీసీ కుల గణన చేపట్టాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం తీసుకువస్తానన్న హామీతో పాటు ఎస్సీ, బీసీలకు 50సంవత్సరాలకే ఎన్టీఆర్ భరోసా పించన్ అందిస్తా మన్న హామీని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘ నాయకులు కుక్కల సత్యనారాయణ, మల్లాడి వెంకటేశ్వరరావు, కర్రి వీరా స్వామి, వనం రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం: ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయని తద్వారా విద్యలో రాణించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం క్రీడలు ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ రామారెడ్డి బాలుర హైస్కూల్లో జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా తూర్పుగోదావరి జిల్లా అండర్ 14,17 బాల్ బ్యాడ్మింటన్, త్రో బాల్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత, పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), కుతుకులూరు, రామవరం సర్పంచులు గొల్లు హేమ తులసి, గిరడా గంగాభవాని, సిరసపల్లి నాగేశ్వరరావు, కర్రి నల్లమిల్లి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రయ్య శిలావిగ్రహాలను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గోదావరి జిల్లాల తొలి స్వాతంత్ర సమరయోధుడు ద్వారబంధాల చంద్రయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టి, ఆయన శిలా విగ్రహాలను రాష్ట్రంలో అన్నిచోట్ల ఏర్పాటు చేయాలని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని కోరారు. రాజమహేంద్రవరంలోని ఆమె క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసి వినిత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డి సువర్ణ రాజు ద్వారబంధాల చంద్రయ్య విశిష్టతను ఆయన ఆశయాలను పురందేశ్వరికి వివరించారు. సువర్ణరాజు విజ్ఞప్తిని ఎంపీ పురందేశ్వరి సావధానంగా విని దీనికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ద్వారబంధాల చంద్రయ్య, జాతీయ యువజన సంఘం ఉపాధ్యక్షుడు అనిశెట్టి మధు, మండల జనసేన అధ్యక్షుడు కట్నం గణేష్ , జనసేన పార్టీ అధ్యక్షుడు చప్పటి శివ నాగ ప్రసాద్, జనసేన నేతలు పోలుమాటి నాని మాలే సతీష్ బల్లి గణేష్ జనసేన నేతలు ఉన్నారు .

వేమన రచనలు మార్గదర్శకాలు కావాలి

విశాలాంధ్ర - కొవ్వూరు : భవిష్యత్తు తరాలకు వేమన రచనలు మార్గదర్శకాలు కావాలని, గాయకుడు సినీ సంగీత దర్శకుడు బల్లేపల్లి మోహన్ అన్నారు. 16వ శతాబ్దంలో తెలుగునాట పుట్టిన మహాకవి వేమన పద్యాలు 5000 ఉన్నాయని వాటిని ప్రజలకు అందించాలని సంకల్పంతో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కలిసేందుకు రాజమండ్రి విచ్చేసిన శని గాయకుడు సంగీత దర్శకుడు మోహన్ పట్టణంలోని సినీ గేయ రచయిత మనశ్రీ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను వీడి, యువత చెడు వ్యసనా లకు బానిసలు కాకుండా భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలపడంలో వేమన పద్యాలు ఎంత దోహదపడతాయన్నారు. వేమన పద్యాలును తన గానంతో సంగీతాన్ని సమకూర్చి 5వేల పద్యాలను ప్రజలకు అందించడంలో తమ సహ కారాన్ని తెలియజేసిన మంత్రివర్యులు కందులదుర్గేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీగేయ రచయిత మనశ్రీ, వర్ధమాన నటుడు సురేష్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతానగరం: సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చినకొండేపూడి 2లో డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యసేవలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ మన ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అలాగే మంచినీటిని కాచి చల్లార్చిన నీటిని తాగాలి, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినరాదు అని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

దీపావళి మందు గుండు సామగ్రి స్వాధీనం

విశాలాంధ్ర – పెరవలి : మండలంలోని పిట్టల వేమవరం గ్రామంలో అనుమతులు లేకుండా అడ్డగర్ల రాంబాబు అనే వ్యక్తి దీపావళి మందు తయారు చేసే ముడి సరుకులను నిల్వవుంచారు. నిల్వ ఉంచిన సామగ్రిని పోలీస్ రెవెన్యు అధికారులు మంగళవారం స్వాధీన పరచుకున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన తప్పనిసరి

- జీవితకాల అభ్యాసంపై అవగాహన సదస్సు
- సెర్ప్ పీడీ మూర్తి

విశాలాంధ్ర - రాజానగరం : వయో పరిమితితో సంబంధం లేకుండా నిరక్షరాస్యత నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరికీ డిజిటల్,ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన తప్పనిసరిగా కల్పించాలని తూర్పు గోదావరి జిల్లా సెర్ప్‌ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్.మూర్తి అన్నారు. మండల కేంద్రమైన రాజానగరంలోని ఎంపిడివో కార్యాలయం ప్రాంగణంలో ఆరు మండలాల ఎంపీడీపీలు, ఏపీఎంలు, సీసీలతో డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి ఉల్లాస్ శిక్షణ తరగతులకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పీడీ మూర్తి మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరికీ జీవితకాల అభ్యాసంలో భాగంగా వయోజన విద్యా గతంలో సంతకం మాత్రమే నేర్పడం జరిగేదని ప్రస్తుతం డిజిటల్,ఆర్థిక అక్షరాస్యతలో సైతం శిక్షణ అందించాలని చెప్పారు.రాష్ట్రా ప్రభుత్వం ఆదేశాలు మేరకు జిల్లాలో మొదటి దశలో భాగంగా ఆరు మండలాలు ఎంపిక చేశామన్నారు. మండలానికి 5087 మంది వయోజను లకి ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతని 200 గంటలు పాటు నేర్పించి, రానున్న మార్చి నెలలో పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్లు ఇస్తామని తెలిపారు. అందుకు ఇంటర్‌పైబడి చదువుకున్న వాలంటీర్లను నియమించి వారికి శిక్షణ అందిస్తామన్నారు. నవంబర్ నుండి వారికి శిక్షణ నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఆరు మండలాలు ఇవే : ఉల్లాస్ శిక్షణ తరగతులకి తూర్పు గోదావరి జిల్లాలో మొదటి దశగా ఎంపిక చేసిన మండలాలు రాజానగరం, రంగంపేట, బిక్కవోలు, పెరవలి, చాగల్లు, నిడదవోలు మండలాలను మొదటి దశలో ఎంపిక చేసినట్లు మూర్తి చెప్పారు. అలాగే మిగితా మండ లాలను ద్వితీయ, తృతీయ దశల్లో వెల్లడిస్తామని తెలిపారు. నిరక్షరాస్యత నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం ప్రజల్లోకి వెళ్తుందా అన్న అను మానాలు వెల్లువెత్తుతున్నాయి. సమాచారం నాయ కులకు, సంబంధిత ఉద్యోగులకు చేరవేయడం లో ఎంపిడివో, ఐకేపీ వెలుగు కార్యాలయాల అధికా రులు పై సదస్సు సమాచారం మాది కాదు అంటే మాది కాదు అంటు చెబుతున్న సమన్వయలోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పలువురు నాయకులు వాపోయారు.జిల్లా స్థాయిలో మొదటి దశలో రాజానగరం మండలం ఎంపికైనప్పటికీ వాటిని ప్రజల్లోకి సమన్వయ లోపాలు లేకుండా తీసుకువెళ్లాలని చెప్పారు. ఈ సమావేశంలో శిక్షణ డి డి పొసయ్య, డీపీఎం రవీంద్ర బాబు,ఏపీఎం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలకు అనుమతి తప్పనిసరి

సీఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - కడియం : దీపావళి బాణసంచా విక్రయించే దుకాణాలకు ప్రభుత్వ అధికారుల అనుమతి ఉండాలని, ప్రభు త్వం సూచించిన నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కడియం సిఐ ఏ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని మండలంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై దృష్టి సారిస్తున్నట్లు సిఐ తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజల శ్రేయస్సు కొరకు బాణాసంచా నిల్వ చేసే గోడౌన్లకు, విక్రయించే దుకాణాలకు నియమ నిబంధనలను వివరించారు. బాణసంచా విక్రయ ప్రదేశాలను కడియం డిప్యూటీ తాసిల్దార్ మహాలక్ష్మి తో కలిసి పరిశీలించారు. వాటిలో విధులు నిర్వహించే వారికి అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జనావాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు దూరంగా విక్రయాలు జరగాలన్నారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా మందుగుండు సామగ్రి తయారుచేసినా, నిల్వ చేసినా, విక్రయించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దొండపూడి, రాజంపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర - గోపాలపురం : రైతు క్షేత్రస్థాయి సమస్యలు తెలుసుకోవడానికి పొలం పిలుస్తుంది కార్యక్రమం దోహదపడుతుందని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ సిహెచ్ వి నరసింహారావు వ్యక్తం చేసారు. మంగళవారం మండలంలోని దొండపూడి, రాజం పాలెం గ్రామాలలో వ్యవసాయం, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ సిహెచ్ వి నరసింహారావు మాట్లాడుతూ రైతులు వారు సాగు చేసే పంటలకు సంబం ధించి రకాల ఎంపికలో తగు జాగ్రత్తలు వహించాలని మన భూమి స్థితిగతులను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి బి.రాజారావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని రైతులు తక్కువ ధరకు ప్రైవేటు వ్యక్తులకు అమ్ము కోకుండా ప్రభుత్వా నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల్లో విక్రయించాలని ఈ ప్రభుత్వం 24 గంటల లోపుగా రైతులకు ఖాతాల్లో ధాన్యపు సొమ్మును జమ చేస్తుందని తెలి పారు. రాజంపాలెం సర్పంచ్ కురుకూరి ధనలక్ష్మి మాట్లాడుతూ రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు టార్పా లిన్ లు, సూక్ష్మ పోషకాలను వీలైనంత త్వరగా అందచేయాలని ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని రైతులు ప్రభుత్వ పథ కాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపాలెం సర్పంచ్ కురుకూరి ధనలక్ష్మి, తెదేపా నాయకులు నందమూరి సత్యనారాయణ, డి మంగతాయారు, హిమబిందు రైతులు మద్దాల సనారి, పోతిరెడ్డి నాగరాజు మరియు పలువు రైతులు పాల్గొన్నారు.

కానూరు, తీపర్రు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర - పెరవలి : మండలంలోని కానూరు తీపర్రు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎ మేరీ కిరణ్ మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోలు పై సందేహాలు నివృత్తి చేసి, రాబోయే దాళ్వా వరికరాలు పై అవగాహన కల్పించామన్నారు. ఈకార్యక్రమంలోవ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మురమండ గ్రామంలో వైద్యశిబిరం

విశాలాంధ్ర - కడియం : జ్వరాలు అధికంగా నమోదు అవడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం , స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల మేరకు మంగళవారం మురమండ గ్రామంలో ఏ.ఎమ్.జి.నగర్‌లోని ఎలిమెంటరీ స్కూల్‌లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరం డాక్టర్ ఎన్ జెస్సీ సుప్రియ ఆధ్వర్యంలో జరిగింది. ఈ వైద్య శిబిరంలో 54 మందిని పరీక్షించగా జ్వరంతో ఉన్న ఇద్దరిని గుర్తించి ఇద్దరికి డెంగీ, మలేరియా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్తిపాటి రామారావు చౌదరి, వట్టికూటి జానకిరామ్, అయినవిల్లి వెంకటే శ్వర్లు, దేవళ్ల రామ్మోహనరావు, పంచాయతీ కార్యదర్శి ఆర్.సత్యనారాయణ ఎంఎల్‌హెచ్‌పి లు అనుపమ, ప్రతిభ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎఎన్ఎమ్‌లు మణిశ్రీ, మహాలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాణసంచా అక్రమ నిల్వలపై పోలీసుల దాడి

విశాలాంధ్ర - మామిడికుదురు : దీపావళి పండుగ పురస్కరించుకుని నగరం మొల్లేటి వారి మెరకలో ఏటువంటి అనుమతులు లేకుండా విక్రయాలు చేస్తున్న మొల్లేటి మోహన సతీష్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు నగరం ఎస్ఐ చైతన్య కుమార్ తెలిపారు. అతని ఇంటిలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోకుండా, ఎటువంటి అనుమతులు లేకుండా నిల్వ ఉంచిన 35,000 విలువ చేసే దీపావళి మందు గుండు సామాగ్రిని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బాధితులకు మంత్రి సుభాష్ పరామర్శ

విశాలాంధ్ర - కాకినాడ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామంలో సోమవారం జరిగిన దీపావళి సామాగ్రి పేలుడు ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన, మరో ఇద్దరు గాయపడ్డారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంగళవారం పరామర్శించారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలు పై ఆసుపత్రి వైద్యులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన కొల్లు వెంకట కృష్ణ భార్య జయశ్రీను, మరో బోటు ప్రమాదంలో విద్యుత్ షాక్‌తో గాయపడిన మల్లాడి శ్రీనును మంత్రి సుభాష్ పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా చెప్పారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ దీపావళి పండుగ నేపథ్యంలో ప్రజలు మందుగుండు సామాగ్రితో అప్రమత్తంగా ఉండాలని వుండాలని కోరారు. సంతోషంగా జరుపుకొనే దీపావళి పండుగ ఒక కుటుంబంలో విషాదం నెలకొల్పడం చాలా బాధాకరం అన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని, దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి సుభాష్ వెంట ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఇన్చార్జ్ సూపర్ రింటెండెంట్ శ్రీనివాసన్, సివిఎస్ఆర్ఎంఓ అనిత, జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య, డాక్టర్ శివకుమార్, హెల్త్ ఇన్స్పెక్టర్ సువర్ణ రాజు ఉన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి

విశాలాంధ్ర - కాకినాడ : రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆయుర్వేదానికి, ఆరోగ్యానికి మూలపురుషుడు శ్రీమన్నారాయణ స్వరూపుడైన ధన్వంతరి భగవాన్ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రాంజీ మాట్లాడుతూ పాలసముద్రం చిలికిన సమయంలో చేతిలో అమృత భాండంతో ధన్వంతరి భగవాన్ అవతరించారని అన్నారు. ఆరోగ్యానికి, దీర్ఘాయుష్కు భరోసా ఇచ్చే వైద్య విధానం ఆయుర్వేదం డాక్టర్ రాంజీ తెలిపారు. ప్రకృతి వైద్యులు డాక్టర్ శిరీష మాట్లాడుతూ ఆయుర్వేదం మనకున్న వ్యాధులను నయం చేయడమే కాకుండా శరీర ఆరోగ్యాన్ని మొత్తాన్ని రక్షిస్తుందని అన్నారు. అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రాంజీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పుష్కర కాలువలో జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని మురారి గ్రామ శివారున పుష్కర కాలువ దాటుతుండగా ప్రమాదవశాత్తు జారిపడి వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో మురారి గ్రామానికి చెందిన ఐనపాల ధర్మరాజు (30) పెద్ద చెరువు దగ్గరలోని పొలానికి వెళ్ళుటానికి దగ్గరలోని పుష్కర కాలువ అక్విటెడ్ సైడ్ వాల్ మీదుగా నడుచుకుంటూ కాలువ దాటుచుండగా ప్రమా దవశాత్తు కాలు జారీ కాలువలో పడిపోయాడు. అప్పటి నుండి అతని కోసం కాలువలో వెతకగా మంగళవారం ఉదయం 9:30 గంటలకు ధర్మరాజు మృతదేహం కాలువలో కనిపించింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్సై శివ నాగబాబు తెలిపారు.

కబడ్డీ విజేతలకు అభినందనలు

విశాలాంధ్ర - పెద్దాపురం : పెద్దాపురం మండలం దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు కబడ్డీ పోటీలో ద్వితీయ బహుమతిని గెలుపొందారు. ఇటీవల విజయవాడలోని ఎంబిసి కళాశాల జెఎన్టీయుకె సెంట్రల్ జోన్‌మెన్స్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 52 టీమ్‌లు పాల్గొన్నాయి. దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ద్వితీయ బహుమతిని గెలిపొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ రెడ్డి తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బి శ్రీనివాస్, ఇఓ జెన్ని బాబు, అకాడమిక్ డీన్ సర్వపామేశ్వరుడు, కళాశాల అధ్యాపకులు, పిడి స్వామి గెలుపుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

స్మశాన వాటిక అభివృద్ధిపై అంత నిర్లక్ష్యమా...

అధికారుల తీరుపై ధ్వజమెత్తిన కౌన్సిలర్లు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపాలిటీలో సుమారు 5 వార్డుల ప్రజలు వినియోగించే బ్రౌన్ పేట పశువులమ్మ తల్లి ఆలయం వద్ద స్మశాన వాటిక అభివృద్ధిపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం ఎందుకో చెప్పాలని కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ, వార్డుల్లో రాత్రి వీధిలైట్లు వెలగక అంధకారంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న ఎందుకు పట్టించుకోవడంలేదని మరొక కౌన్సిలర్ నేతల హరిబాబు మున్సిపల్ అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, అత్యవసర సమావేశాలు మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అజెండాలో క్రైస్తవ స్మశాన వాటిక అభివృద్ధి చర్చల్లో భాగంగా ఐదు వార్డుల ప్రజల వినియోగించే పశువులమ్మ తల్లి ఆలయం వద్దగల స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని తీర్మానాలు చేసిన అభివృద్ధి పనులు ఎందుకు అమలు చేయడం లేదని ఆ వార్డు కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ నిలదీశారు. పట్టణంలో స్మశాన రెండు వాటికలకు ఒకేసారి తీర్మానాలు చేసి నిధులు కేటాయించగా ఒక స్మశాన వాటికే ఆజెండాకు రావడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. సదరు స్మశాన వాటిక పనులు సత్వరమే చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణకు కౌన్సిలర్ సత్యనారాయణ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీవిద్య మాట్లాడుతూ స్మశాన వాటిక టెండర్ పనులు పూర్తయ్యాయని అయితే కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో ఇప్పటికే ఒక నోటీసు జారీ చేశామని రెండో నోటీస్ కూడా జారీ చేసి పనులు చేపట్టకపోతే టెండర్ రద్దుచేసి మళ్లీ పిలుస్తామని వివరించారు. సీనియర్ కౌన్సిలర్ నేతల హరిబాబు మాట్లాడుతూ లైటింగ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని టైమర్లు పనిచేయడం లేదని, సగానికి పైగా వీధి దీపాలు వెలగడం లేదని ఆరోపించారు. మున్సిపల్ ఏఈ రమేష్ మాట్లా డుతూ పట్టణంలో సుమారు 2వేలకు పైగా లైట్లు ఉండగా 120 సెట్లు పనిచేయడం లేదని, టెండర్ ఖరారు అనంతరం వచ్చే సామాగ్రి ద్వారా 30 రోజుల్లో లైటింగ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మున్సిపల్ షాపులు స్టేషన్ సెంటర్లో, పలు సెంటర్లలో సబ్లీజులకు పొంది అసలు నిర్వాహకులు ఆదాయం పొందుతూ ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్నారని, వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను నేతల హరిబాబు కోరారు. ఇంకా పలు సమస్యల పై పలువురు కౌన్సిలర్లు సమావేశంలో అధికారులను నిలదీశారు. సమావేశంలో ఆవాల లక్ష్మీ నారాయణ, పితాని కృష్ణ, తదితరులు మాట్లాడారు.

విజిలెన్స్ వాక్‌థాన్

విశాలాంధ్ర - గండేపల్లి : సూరంపాలెంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్-2024 సందర్భంగా ఈ సంస్థ ఉద్యోగులు రామేశ్వరం పేట కూడలి వరకు వాక్ థాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పవన్ కుమార్ మాట్లాడుతూ అవినీతి నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎవరైనా కేంద్ర ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే 'పిడిపి 'చట్టం ద్వారా సంబంధిత అధికారులకు, విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. చిన్నపిల్లలలో విద్యార్థి దశ నుండి అవినీతి గురించి, దేశ సమగ్రత గురించి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శించిన "అవినీతి వద్దు నిజాయితీ ముద్దు", "అవినీతి సొమ్ము నిలువదు నమ్ము", "చేయి చేయి కలుపుదాం అవినీతిని తరుముదాం" తదితర నినాదాలు పలువురిని ఆకట్టుకోవడమే కాక ఆలోచింపచేసాయి. ఈ సందర్భంగా నాయకంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు వీరేంద్ర, కోటేశ్వరరావు, మహేష్, మూర్తి పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం : సీఐ

విశాలాంధ్ర - రాజోలు : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రాజోలు ఎస్ఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో రాజోలు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని రాజోలు సిఐ నరేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు. కళాశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్‌లు సుమారు 30 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని సీఐ నరేష్ కుమార్ అన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సిఐ, ఎస్ఐ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మలికిపురం ఎస్ఐ సురేష్, సఖినేటిపల్లి ఎస్ఐ , ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సిరిపురంలో సారాబట్టిపై ఎక్సైజ్ దాడులు

600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : జిల్లా ఎక్సైజ్ అధికారి కృష్ణకుమారి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గంలో నాటు సారా మాఫియాపై ఉక్కు పాదం పెట్టమని ఎక్సైజ్ సిఐ శివప్రసాద్ అన్నారు. నాటు సారా అమ్మిన కాచినా, " వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఏలేశ్వరం మండలం సిరిపురంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించగా 600 లీటర్లు బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడులలో ఎస్ఐ వంశీ రామ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు పరిశీలకునిగా

యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ శ్యామ్‌కుమార్

విశాలాంధ్ర -కాకినాడ : అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు) ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో ఈనెల 30వ తేదీ నుండి నవంబర్ 3వ తేదీ వరకు జరగనున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీ (మెన్)లకు పరిశీలకునిగా యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రెటరీ డా జి శ్యామ్‌కుమార్‌ను నియమిస్తూ న్యూఢిల్లీలోని అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు) ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ మంగళవారం విసి ఛాంబర్‌లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ మాట్లాడుతూ చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో జరగనున్న సౌత్‌జోన్ యూనివర్శిటీ కబడ్డీ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించి జెఎన్‌టియుకె యూనివర్శిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల కబడ్డీ పోటీ (మెన్)లకు పరిశీలకునిగా నియమితులైన డా జి శ్యామ్‌కుమార్‌ను ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణతో పాటు రెక్టార్ ప్రొ కెవి రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ డి కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

కూటమి అభ్యర్థిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర - సీతానగరం, రాజానగరం: కోరుకొండ మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖర్ అత్యధిక మెజా రిటీతో గెలిపించాలని సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి నేతలు సమన్వయంతో ఎలా పని చేయాలనేదానిపై చర్చ నిర్వహించారు. ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ పేరా బత్తుల రాజశేఖర అత్యధిక మెజారిటీతో గెలిపించి ఘన విజయం సాధించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి సభ్యులు శ్రీ వేపాడ చిరంజీవి రావు, భాజపా కన్వీనర్ వీరన్న చౌదరి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కాకినాడలో పెన్సిలిన్-జి పరిశ్రమ ప్రారంభం

విశాలాంధ్ర - తూర్పు గోదావరి : లైఫియస్ ఫార్మా ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఏర్పాటు చేసిన అత్యాధునిక 15,000 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో కాకినాడలో ఏర్పాటు చేసిన పెన్-జి తయారీ కేంద్రాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించినట్లు లైఫియస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎం.వి. రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మా పెన్-జి పరిశ్రమ దేశీయ ఉత్పత్తిని పెంపొందించడానికి అత్యవసర ముడి పదార్థాల దిగుమతులను తగ్గించడంలో ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. భారత ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు మద్దతుగా భారతదేశాన్ని అంతర్జాతీయ ఔషధ తయారీ రంగంలో కేంద్ర బిందువుగా నిలిపే లక్ష్యంలో భాగంగా ఇదో కీలక పరిణామంగా వర్ణించారు.

ఈ కార్యక్రమంలో జగత్ ప్రకాష్ నడ్డా (కేంద్ర రసాయనాలు ఎరువులు, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి), డాక్టర్ మన్సుఖ్ మాండవియా (కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి) ,. అనుప్రియా పటేల్ (కేంద్ర సహాయ మంత్రి రసాయనాలు ఎరువులు, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం శాఖ), ప్రతాప్ రావు జాదవ్, (ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి), సుశ్రీ శోభా కరంద్లాజే (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిబీ కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి) సమక్షంలో దృశ్య మాధ్యమం ద్వారా పాల్గొన్నట్లు తెలిపారు.

కాకినాడ నగరపాలక సంస్థకు రెండు అత్యుత్తమ పురస్కారాలు

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్ర ప్రభుత్వం కాకినాడ నగర పాలక సంస్థకు రెండు అత్యుత్తమ పురస్కారాలు ప్రకటించింది. పీఎం స్వనిధి కార్యక్రమం కింద ఎక్కువ మంది వీధి విక్రయ దారులకు రుణాలు మంజూరు చేసినందుకు అవార్డుకు కాకినాడ నగరపాలక సంస్థను ఎంపిక చేశారు. 2021 నుంచి 2024 వరకు మొత్తం 17369 మందికి మూడు విడతల్లో రుణాలు కల్పించడం ద్వారా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్‌కు ఈ పురస్కారం దక్కింది. అలాగే స్వనిధితో సమృద్ధి విభాగం కింద రుణాలు పొంది అభివృద్ధి చెందిన విభాగంలో కూడా నగరపాలక సంస్థకు ప్రథమస్థానం దక్కింది. నగరంలో 52084 మంది కుటుంబసభ్యులు అభివృద్ధి చెందినట్లు గుర్తించి కాకినాడ నగరపాలక సంస్థకు ఈపురస్కారం అందించారు. మంగళ వారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన సదస్సు లో ఈ పురస్కారాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్‌కు బదులుగా అదనపు కమిషనర్ కెటి సుధాకర్ అందు కున్నారు. ఆయన వెంట టీపీఆర్ఓ కే శైలజ, మెప్మాసిటీ మిషన్ మేనేజర్ వెంకటరాజు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలి

పర్యాటకశాఖ కార్యదర్శితో మల్లాడి భేటీ

విశాలాంధ్ర - యానాం : పుదుచ్చేరి ప్రజాపనుల, పర్యాటకశాఖల కార్యదర్శి డా జయంత్ కుమార్ సోమవారం యానాంలో పర్యటించారు. పుదు చేరిలో పనిచేసే ప్రతి ఐఏఎస్ అధికారి కరైకాల్, మాహే, యానాం ప్రాంతాల్లో ప్రతి నెలా పర్యటించాలని లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్నాథన్ ఆదేశాల మేరకు జయంత్ కుమార్ యానాం పర్యటనకు వచ్చారు.పుదుచ్చేరి ప్రజాపనుల, పర్యాటకశాఖల కార్యదర్శి డా జయంత్ కుమార్‌ని ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి యానంలో ఉన్న సమస్యల గురించి చర్చించిన పుదుచ్చేరి ప్రభుత్వ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యానాం టవర్ గురించి చెపుతూ టవర్‌లో పనుల నిమిత్తం ఒక కోటి 8 లక్షల రూపాయలు , టవర్ లిఫ్ట్ పనిచేయడం లేదు అని మిగతా మిగిలిన పనులు కూడా చేయాలని అడిగారు. వారు పుదుచ్చేరి ఫోన్ చేసి అధికారులతో మాట్లాడగా ఈ సమస్యను త్వరలోనే పరిష్కరించాలని చెప్పారు. ఐలాండ్ నంబర్3 వుడెన్ వాక్‌వే సంబంధించిన పనులకు మరలా పరిమిషన్ అడగడం, బొటానికల్ గార్డెన్లో ఉన్న లేజర్ షో, మహిళలకు కట్టిన అసోసియేషన్ బిల్డింగ్ వారికి ఇవ్వాలని, యానాం రాజీవ్ గాంధీ బీచ్ వద్ద యానాం శివలింగం, కాంస్యంతో ఏనుగులు ఏర్పాటుకు, యానంలో మరికొన్ని టూరిజం ప్రాజెక్టులను రెడీ చేసి ఇస్తే వచ్చే నెల రెండో వారం నాటికి ఢిల్లీ వెళ్లి సెక్రెటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టూరిజం మినిస్టర్‌కి సబ్మిట్ చేస్తానని పుదుచ్చేరి రాష్ట్రం, యానాం సంబంధించిన ప్రాజెక్టులను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఇస్తామని, దీనికి సంబంధించిన ఫైల్స్ అన్నీ సిద్ధం చేసుకుని ఇవ్వాలని తెలియజేశారు. పిడబ్ల్యుడిలో రోడ్లు వేయడానికి కొన్ని హెడ్స్‌లో నగదు లేని కారణంగా వాటి కోసం పుదుచ్చేరి నుంచి 2కోట్లు నిధులు యానాంకు ఇవ్వాలని కోరారు. పిడబ్ల్యుడి లో ఉన్న సమస్యలు మీద సివిల్ ఆర్ రెగ్యులర్ కోసం హైకోర్టు నుంచి నోటీస్ వచ్చిందని దానికి ముందు పోస్టులు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని కోర్టులో ఒప్పుకున్నారని, కాబట్టి వారికి కూడా రెగ్యులర్ చేసేలా చెప్పాలని మల్లాడి కోరారు.

జనసైనికులకు గౌరవం దక్కకుంటే తిరుగుబాటు

జనసేన ఆత్మీయ సమావేశంలో తాతాజీ కీలక వ్యాఖ్యలు

విశాలాంధ్ర - అమలాపురం : అమలా పురంలో సీనియర్ కాపు నాయకుడు కల్వకొలను తాతాజీ జనసేనలో చేరిన నేపథ్యంలో మంగళ వారం జనసైనికులు, వీరమహిళలతో తాతాజీ నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఘాటైన విమర్శలు చేశారు. గ్రామాల్లో జనసైనికులకు సరైన గౌరవం దక్కకపోతే తిరుగుబాటు చేయడానికి వెనకాడం. మద్యం రేటు ఎమ్మార్పీ కంటే ఎక్కువకు అమ్మితే ప్రశ్నిస్తాం. ఇసుక దందాలు జరిపితే ప్రశ్నిస్తాం. ప్రభుత్వ ఆశయాలకు వ్యతిరేకంగా అవినీతి ఎక్కడ జరిగినా ప్రశ్నిస్తాం. పవన్ కల్యాణ్ ప్రశ్నించమన్నారు. నీతిసైన పాలన కోసమే ప్రశ్నిస్తాం. టీడీపీ కార్యకర్తలను పిలుచుకుని చివరకుర్చీ వేసి జనసేన కార్యకర్తలకు మొక్కుబడిగా ఎక్కడో మూలన కుర్చీవేసి కూర్చోబెడితే సహించం. ఎమ్మెల్యేకు ఇదే తెలియజేస్తున్నాం. అమలాపురం నియోజకవర్గంలో 50 శాతం ఓటు బ్యాంకు జనసేనదే. పదేళ్లు అలుపెరగని జనసైనికులు పోరాటం చేశారు. ఈ రోజు ఆ గౌరవం దక్కాలి. ప్రభుత్వ గ్రాంట్ల విషయంలో గ్రామాల్లో జనసైనికులు కోరినచోట కేటాయించాలని తాతాజీ అధికార పార్టీ నాయకులకు హెచ్చరికలు చేశారు. సమావేశ వేదికపై లింగోలు పండు తదితరులు పాల్గొన్నారు.

తాటాకు తెగులు నివారణపై చర్యలు

విశాలాంధ్ర - కొత్తపేట : తాటాకు తెగులు నివారణకు తీసుకోవలసిన చర్యలపై రైతులకు మండల వ్యవసాయ అధికారి పి పద్మలత అవగాహన కల్పించారు. అవిడి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో క్షేత్ర సందర్శన చేసి పొలాలలో ఉన్న ఆకుముడత, తాటాకు తెగులు లక్షణాలు, అవి వ్యాపించడానికి అనుకూల పరిస్థితులు, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు రైతులకు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ వారంలోని ప్రతి మంగళ, బుధ వారాల్లో రోజుకి రెండు గ్రామాల చొప్పున మండలం అంతా ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో వ్యవసాయ, పశు విజ్ఞాన, రెవెన్యూ అనుబంధ శాఖలకు సంబంధించిన అధికారులు, శాస్త్రవేత్తలు క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొనిపరిష్కార మార్గాలు సూచిస్తారని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని గ్రామాలలో ప్రారంభించారని, గత సీజన్‌లో ఉన్న విధంగా రాండమ్ మిల్ జనరేషన్ సిస్టమ్‌ను తీసివేసి రైతులు తమకు నచ్చిన మిల్లులకు ధాన్యం తరలించు కోవచ్చని, ముందుగా రైతు సేవ కేంద్రాల వద్ద వచ్చి తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం, గ్రామ టీడీపీ అధ్యక్షులు సూరవరపు రామకృష్ణ, రైతులు ముదునూరి రామకృష్ణరాజు, చిక్కం శ్రీను, తోరం పుల్లయ్య, వెంకటేశ్వర రావు, చిన్న పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు పడిపోయినవి

కాకినాడ జిల్లా, తుని మండలం, టి.తిమ్మాపురం గ్రామానికి చెందిన **పోల్నాటి సావిత్రమ్మ, భర్త నాగరాజు**కు, కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండలం, కె.కొత్తపల్లి గ్రామం **సర్వే నెం.176/3**లో **య.2.44** సెంట్లు భూమి కలదు.నాకు **భూమి ది.3-11-2006**న తేదిన ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రిజిస్టర్డ్ కాబడిన **నెం.3372/2006** దాన పట్టా దస్తావేజు రీత్యా నాకు దాఖలుబడింది.ఈ దస్తావేజులు పట్టుకుని **21-10-2024**వ తేదిన కే కొత్తపల్లి గ్రామం నుండి ప్రత్తిపాడు ప్రయాణిస్తున్నప్పుడు మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పోల్నాటి సావిత్రమ్మ, భర్త పోల్నాటి నాగరాజు, టి.తిమ్మాపురం గ్రామం, తుని మండలం, కాకినాడ జిల్లా

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ సిటీ కాపురస్తులు నా క్లయింటు **శ్రీ పీసుపాటి శేతు మాధవరావు** గారి తరుపున యెల్ల జనులకు మరియు **కొండపల్లి కేశుబాబు, కొండపల్లి రామలక్ష్మి** గార్లకు తెలియజేయునది ఏమనగా.

1998 డిసెంబర్‌లో వినాయక చిట్‌ఫండ్స్ (ఫర్మ్ రిజిస్ట్రేషన్ నెం. 245 ఆఫ్ 1998) పేరుతో ది. 21-12-1988 తేదిన 1) పీసుపాటి శేతు మాధవరావు 2) ప్రత్తి నారాయణ రావు 3) పీసుపాటి అప్పల వీర వెంకట సత్యనారాయణ మరియు 4) కొండపల్లి కేశుబాబు గార్లు పార్టనర్స్ పార్టనర్‌షిప్ అగ్రిమెంటు వ్రాసుకుని ప్రారంభించి యున్నారు. వీరందరూ కలసి శ్రీ వినాయక చిట్‌ఫండ్స్, కాకినాడలోను మరియు జంగారెడ్డిగూడెంలోను ప్రారంభించినారు. జంగారెడ్డి గూడెం బ్రాంచి వ్యవహారం అంతా అనగా డబ్బులు పనులు మరియు పేమెంట్స్ అన్ని శ్రీ కేశుబాబు గారు వారి భార్య శ్రీమతి రామలక్ష్మి గారు చూసుకొనేవారు. తర్వాత, 2012 సంవత్సరంలో వినాయక చిట్‌ఫండ్స్ లిమిటెడ్ కంపెనీగా మార్చినారు. లిమిటెడ్ కంపెనీలో కూడా ది.07-08-2012 నుండి 16-10-2023 వరకు శ్రీమతి కొండపల్లి రామలక్ష్మి గారు డైరెక్టరుగా ఉన్నారు. అవిడ తరుపున ఆమె భర్త అయిన శ్రీ కొండపల్లి కేశుబాబు గారు కంపెనీ వ్యవహారాలు చూసుకొనేవారు, మొదటి నుంచి కూడా జంగారెడ్డిగూడెం బ్రాంచికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలన్ని శ్రీ కొండపల్లి కేశుబాబు గారు, వారి భార్య శ్రీమతి రామలక్ష్మి గారు చూసుకొనే వారు. ఈరోజు వరకూ కూడా జంగారెడ్డిగూడెం బ్రాంచికి సంబంధించిన లెక్కలు ఏమీ తేల్చకుండా సొమ్ము సుమారు 8 కోట్లు రూపాయలు పైన వారి వద్ద ఉంచుకున్నారు. స్నేహితుడనే నమ్మకముతో, అభిమానంతో శ్రీ పీసుపాటి శేతు మాధవరావుగారు ఈరోజు వరకు వారిని తన వాటా సొమ్మును ఇమ్మని అడగలేదు. జంగారెడ్డిగూడెం బ్రాంచికి కావలసిన మొత్తం మెటీరియల్ ఇన్ని సంవత్సరాలు కూడా శ్రీ పీసుపాటి శేతు మాధవరావు గారు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా వారికి యిచ్చినారు. అంతే కాకుండా కాకినాడ బ్రాంచి నుంచి సొమ్మును కూడా కొండపల్లి కేశుబాబు గారు తీసుకుని, లాభాలు వస్తాయని జంగారెడ్డి గూడెం తన ఫ్యాక్టరీలో ఇన్వెస్ట్ చేసుకున్నారు. మరియు జంగారెడ్డిగూడెం బ్రాంచిలో వచ్చిన లాభాలతో కేశుబాబు గారు వారి కుటుంబ సభ్యుల పేరు మీద చాలా ఆస్తులు కొన్నారు. శ్రీ పీసుపాటి శేతు మాధవరావు గారికి తెలియకుండా సమకూర్చుకున్నారు. ఏవిధమైన ఆస్తి లేని వ్యక్తి శ్రీ పీసుపాటి శేతు మాధవరావు గారిని మోసం చేసి ఈరోజు కోట్లకు పడగెత్తారు. శ్రీ పీసుపాటి శేతు మాధవరావు గారిని మోసం చేసిన సొమ్ముతో జంగారెడ్డి గూడెంలో అంజని ఆగ్రోటెక్ అనే ఫ్యాక్టరీ ప్రారంభించినారు. ఇది యిలా ఉండగా, కోవిడ్ సమయంలో మొత్తం చిట్ ఫండ్స్ వ్యాపారము ఆగిపోవడం వలన కంపెనీ ఆర్థిక పరిస్థితి దెబ్బతిని కంపెనీ నష్టాలలోకి వచ్చింది. ఈ సమయంలో శ్రీ శేతు మాధవరావు గారు, కొండపల్లి కేశుబాబు గారిని, వారి భార్య రామలక్ష్మి గారిని గత 26 సం.రం.లు నుండి జంగారెడ్డిగూడెం బ్రాంచి నుండి తనకు రావలసిన లాభాల వాటా యివ్వమని అడిగినారు. వారు ఒక పైసా కూడా ఇవ్వం, మీ ఇష్టం వచ్చినట్లు చేసుకో అని అన్నారు. అంతే కాకుండా మాధవరావు గారిని ఐ.పి. పెట్టమని వత్తిడి చేసినారు. దానికి మాధవరావు గారు అంగీకరించలేదు. తన శక్తి కొలది చందదారులు ఎవ్వరిని మోసం చేయకుండా డబ్బులు తిరిగి యివ్వడానికి ప్రయత్నిస్తున్నారు. చాలా వరకూ చందాదారుల సొమ్ము చెల్లించారు. పార్టనర్స్ మోసం చేయుట వలన శేతు మాధవరావుగారు ఆర్థిక ఇబ్బందులలో పడ్డారు. ఈరోజుకు కూడా చందదారులు డబ్బులు తిరిగి చెల్లించడానికి ప్రయత్నిస్తున్నారు. వారికి ఎవరినీ మోసం చేసే ఉద్దేశ్యం లేదు. కేశుబాబు గారు చేసిన నమ్మక ద్రోహానికి నా క్లయింటు పీసుపాటి శేతు మాధవరావుగారు బలయ్యారు.

కొండపల్లి కేశుబాబు గారికి వారి భార్య రామలక్ష్మి గారికి తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు ప్రచురణ అయిన వారం రోజులలో మీరు జంగారెడ్డి గూడెం బ్రాంచిలో గత 26 సం.రం. లు నుండి జరిపిన వ్యాపార లావాదేవీల అకౌంట్సు అన్ని నా క్లయింటు శ్రీ సేతు మాధవరావు గారితో తేల్చుకోవలెను. ఆయనకు మీరు ఇవ్వవలసిన రూ.8 కోట్లు అందజేయగలరు లేని యెడల నా క్లయింటు శ్రీ సేతు మాధవ రావు గారు మీపై తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

కె.వి.ఎన్.ఎస్.ఎన్. మూర్తి, అడ్వకేట్
హైకోర్టు, ఆంధ్రప్రదేశ్ జి.ఎఫ్-3, మాలతి నివాస్ అపార్టుమెంట్స్, ఉండవల్లి, అమరావతి రోడ్డు, గుంటూరు జిల్లా, ఏ.పి.
సెల్: 99493 94515

అభివృద్ధే ధ్యేయంగా కృషి : ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - పెదపూడి : నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సుపరిపాలన అం దించాలని కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ కేతా తులసి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. కార్యక్ర మానికి ఎక్స్అఫీషియోగా ఎమ్మెల్యే హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అధికారులు, ప్రజాప్రతినిదులు పరస్పర సహకారంతో ప్రజలకు అభి వృద్ధి, సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ తులసి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని చేసిన వాగ్దానాన్ని త్వరగా అమలు చేయాలని కోరారు. అలాగే కాంగ్రేగుల ఎంపీటీసీ సభ్యుడు పేపకాయల వెంకటరమణ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలకు సంబంధించి గ్రామాల్లో బెల్టుషాపులు ఏర్పాటు చేస్తున్నారని వాటిని లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముందుగా వ్యవసాయ, విద్యా, ఉపాధిహామీ పథ కం మొదలగు శాఖల వాటి అభివృద్ధి పనులు వివ రించారు. అలాగే మిగిలన శాఖలన్ని శాఖాల వారి గా వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యు రాలు పేపకాయల వెంకటలక్ష్మి, ఎంపీడీఓ నల్లమిల్లి సరేంద్రరెడ్డి, తహసిల్దార్ పీవీ సీతాపతిరావు, సామ సామాజిక ఆరోగ్యకేంద్రం సూపరింటెండెంట్ అనుష, ఈఓ ఆర్డీ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

సీహెచ్ఓ వెంకటరత్నంకు ఘన సత్కారం

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని పెదపళ్ల ఆరోగ్య కేంద్రంలో సుదీర్ఘ కాలంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ఓ)గా పనిచేసి పదవీ విర మణ చేసిన వెంకటరత్నంకు మంగళవారం ఘన సత్కారం జరిగింది. స్థానిక పీహెచ్సీ ఆవరణలో వైద్యాధికారులు పి భవానీ శంకర్, డి సాయి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రసంగించారు. సుమారు 35ఏళ్ళ పాటు వివిధ హోదాల్లో అంకిత భావంతో విధులు నిర్వహించి విమర్శకుల ప్రశంసలు అందుకున్న సీహెచ్ఓ వెంకటరత్నం సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పలు వురు వక్తలు కొనియాడారు. అనంతరం శాలువా కప్పి పూలమాలలు వేసి మెమోంటోను బహుకరించి ఘనంగా సత్కరించారు. వైద్యారోగ్యశాఖ అధికా రులు ఎన్ సత్యకుమార్, సీహెచ్ వెంకటేశ్వరరావు, ఏవివి రాజా అక్కుల, ఎం శ్రీనివాసరావు, పి ఉమ, వి రమణ, వి సుబ్బారావు, ఎన్ సురేష్, డి సుగుణలక్ష్మి, ఆర్ రాజా రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజం కోసం ఏకతాటిపై ప్రయాణం

విశాలాంధ్ర - రాజానగరం : అవినీతి రహిత సమాజం కోసం ప్రభుత్వం,పౌరులు, ప్రైవేట్ రంగం వంటి అన్ని విభాగాలూ ఏకతా టిపైకి రావాలని ఓఎన్జిసి సీజీఎం సోమశేఖర్ కోరారు. విజిలెన్స్ అవ గాహన వారోత్సవ ల్లో భాగంగా మండలంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత భవిష్యత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర వహించనుందన్నారు. అవినీతి వ్యతిరేక పోరాటంలో వారు కట్టు బడి ఉండాలని సూచించారు. పౌర సమాజానికి మార్గదర్శకత్వం ఇవ్వడంలో వ్యక్తిగత ప్రవర్తన ఎంతో కీలకమన్నారు.ప్రత్యేక అతిథిగా హాజరైన ఓఎన్జిసి సీజీఎం భాస్కర్ మాట్లాడుతూ అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 వరకు జరగనున్న ఓఎన్జిసి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా, విద్యార్థుల్లోఅవినీతి వ్యతిరేక స్ఫూర్తి కలిగించేందుకు వివిధ పోటీలు, చైతన్య సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు, అధ్యాపకులు, సిబ్బందితో అవినీతి రహిత సమాజం నిర్మాణానికి తమ కట్టుబాటు ప్రదర్శిస్తూ నైతికత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవిఎస్ బాబు,జీజీయు డైరెక్టర్ డాక్టర్ పిఆర్.కె.రాజు, ఓఎన్జిసి డీజీఎం డాక్టర్ ఎం.శ్రీనివాస్, గైట్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని చెముదులంక గ్రామ పరిధి లోని దీపావళి మందు గుండు సామగ్రిని అక్రమంగా తయారు చేస్తున్న వ్యక్తిని మంగళవారం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం అశోక్ తెలిపారు. వివరాలు ప్రకారం అదే గ్రామానికి చెందిన కంభంపాటి సత్యనారా యణ(47) అనే వ్యక్తి అక్రమ దీపావళి మందు గుండు సామగ్రి తయారీ చేస్తు న్నట్టు పోలీసులకు సమాచారం అందటంతో దాడిచేసి అదుపులోకి తీసుకున్నా మన్నారు. ఇంట్లో 25 తారాజువ్వలు, రెండు కేజీల సిసింద్రీ ముందు, ఒక కేజీ పటాసును అతని వద్దనుండి స్వాధీనం చేసుకున్నామన్నారు. దీనిపై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అలాగే అనధికారంగా దీపావళి టపాసులు తయారుచేసిన, విక్రయించిన కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

మెగాస్టార్‌ని కలిసిన మల్లాడి

విశాలాంధ్ర - కాకినాడ : సినీనటుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత చిరంజీవిని జన సేన నాయకులు, మల్లా డి రామారావు మెమోరి యల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ 2024 సంవత్స రానికి సంబంధించి అక్కినేని నాగేశ్వరరావు జాతీయ అవార్డుకు మెగాస్టార్ చిరంజీవి ఎంపికయ్యారు. హైదరా బాద్‌లో జరిగిన ఈ అవార్డు కార్యక్రమానికి బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, కాకినాడ సిటీకి చెందిన మల్లాడి రాజేంద్రప్రసాద్‌కు ప్రత్యేక ఆహ్వానం అందింది. అవార్డు ప్రదానోత్సవ అనం తరం చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేసిన మల్లాడి తమ ట్రస్టు ద్వారా కాకినాడ జిల్లాలోని కూటమి నాయకు లకు, కార్యకర్తలకు విద్య, వైద్య పరంగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించగా, ప్రజలకు మరింత సేవ చేయాలని చిరంజీవి అభినందనలు తెలియచేశారు.

18 ఏళ్లు నిండితే ఓటర్లుగా నమోదు కావాలి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు : జిల్లాలో జనవరి, 2025 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో ఎస్ఎస్ఆర్ -2025 డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విడుదల చేశా రు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఎస్ఆర్ -2025లో భాగంగా 16,38,436 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో పురుష ఓటర్లు 7,99,781 మంది, మహిళా ఓటర్లు 8,38,531 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 124 మంది ఉన్నారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డ్రాఫ్ట్ పబ్లికేషన్‌ను విడుదల చేశామన్నారు. ఈనెల 29వ తేదీ నుండి నవంబరు 28వ తేదీ వరకు క్లైయిమ్స్ అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు తెలిపారు. తుది ఓటర్ల జాబితాను (ఫైనల్ పబ్లికేషన్)ను 2025 జనవరి 6వ తేదీన ప్రచురిస్తామన్నారు. బూత్ స్థాయిలో నవంబరు నెలలో ఎన్నికల కమి షన్ నిర్దేశించిన శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించి బిఎల్ఓలు బూత్ వద్దే క్లైయిమ్ లను, అభ్యంతరాలను స్వీకరిస్తారన్నారు. ఈదృష్ట్యా రాజకీయ పక్షాల వారు బిఎల్ఎలను నియ మించుకుంటే స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించడానికి అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, నెరుసు నెలరాజు(బిజెపి), ఎస్. బాబు ప్రసాద్(కాంగ్రెస్), డివిఎన్ విడి ప్రసాద్(సిపిఐఎం), సిర్రా భరత్, డి. రత్నబాబు(బిఎస్పీ), యు. బాలానందం, ఎస్. అచ్యుత్ బాబు, టి. విష్ణు(టిడిపి), ఎ. రవి, పి. ఆదిశేషు(సిపిఎం) పాల్గొన్నారు

ఆర్అండ్ఆర్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

విశాలాంధ్ర ప్రతినిధి-ఏలూరు: పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీలలో ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత నిర్మాణ ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలకు జాయింట్ కలెక్టర్, ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీ సర్, పి.ధాత్రి రెడ్డి ఆదేశించారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో ఆర్అండ్ఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణం, ఇతర అంశా లపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆర్అండ్ఆర్ ప్యాకేజికి సంబంధించి పెం డింగ్ గ్రీవెన్స్‌లను త్వరగా పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. కొవ్వూరు, ఏలూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఆర్ఎంసి-1అండ్ 2) వారు త్వరితగతిన భూనష్ట పరిహారం బిల్లులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ముక్కంటి, ఆర్.వి. రమణ నాయక్, ఐటిడిఎ ఏపిఓ పివిఎస్ నాయుడు, గిరిజన సంక్షేమం, పంచాయితీ రాజ్, హౌ సింగ్ తదితర శాఖల ఏఈలు, డిఇలు, తహశీల్దార్లు, ఎంపిడివోలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు విద్యా సంస్థల్లో రాయితీ ఇవ్వాలి : ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర -భీమవరం: జర్నలిస్టు పిల్లలకు ప్రయివేట్ విద్యా సంస్థల ఫీజుల్లో 50 శాతం రాయితీ ఇచ్చేలా చర్యలు తీసుకో వాలని మంగళవారం ఏపీయూడ బ్ల్యూజే పశ్చిమ గోదావరిజిల్లా శాఖ ప్రతినిధులు కలెక్టర్ నాగరాణికి వినతి ప్రతం అందచేశారు. ప్రయివేటు విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు గతంలో 50 శాతం ఫీజు రాయితీ ఇచ్చారని, ఈ విద్యాసంవత్సరం లోకూడా రాయితీని కొనసాగించాలని నాయకులు కోరారు. అదే విధంగా వచ్చే ఏడాదికి సంబందించి మీడియా ఎక్రిడేషన్లు త్వరతగతిన ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని అలాగే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇప్పించాలని కోరా రు. దీని పై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ ఫీజు రాయి తీపై విద్యా శాఖకు సూచిస్తామని, అమలు జరిగేలా చూడాలని చెబుతా మ న్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వాకల సాయిబాబా, కార్యదర్శి గజపతివర ప్రసాద్, ఐజెయు నేషనల్ కౌన్సిల్ సభ్యుడు ముత్యాల శ్రీనివాస్, ఏపియుజెడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రంశెట్టి గిరిజాపతి, ఎలక్ట్రానిక్స్ మీడియా జిల్లా అధ్యక్షుడు జక్కంశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి తులా భాస్కర్, యూనియన్ నాయకులు లింగమూర్తి, ఎస్పీ లక్ష్మయ్య, నూకల సత్యనారాయణ, కెవిఎస్ఆర్కె గోపాలకృష్ణ, కమ్మిల హనుమంతరావు, బి.రామాం జనేయులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలి : జేసీ రాహుల్

విశాలాంధ్ర - తాడేపల్లి గూడెం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా లను రైతులు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ అన్నారు. మంగళ వారం తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి రైతు సేవ కేంద్రా వద్ద జిల్లాలో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ తాడేపల్లిగూడెం నియోజకవర్గ శాసనస భ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గత సీజన్లో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచు కొని ధాన్యం కొనుగోలుకు మేలైన కొత్త పాలసీని అమల్లోకి తీసుకువచ్చినట్టు తెలిపారు. ఏమిల్లుకు ధాన్యం తరలించాలో రైతుకే ఆప్షన్ ఇవ్వాలని అన్నా రు. జిల్లాలో 121 ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీల ద్వారా 340 రైతు సేవ కేంద్రలను అప్పగించి ధాన్యం కొనుగోళ్లను చేయనున్నట్టు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా సివిల్ సప్లై మేనే జర్ టి. రామ ప్రసాద్, డీఎస్ఓ. ఎన్.సరోజ, ఏ ఎస్ ఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, మెగా బ్రదర్ నాగబాబు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటిన్‌లో అన్నదానం చేశారు. జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మ లపల్లి రమేష్ ఈ క్యాంటీన్‌ను ప్రారంభించి పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మెగా బ్రదర్ నాగబాబు పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.

పశువులకు గర్భకోశ చికిత్సా శిబిరం

విశాలాంధ్ర - పెరవలి : రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఖండవల్లి గ్రామంలోని పశు వైద్యశాల వద్ద పశువులకు ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పలువురు పశు వైద్యులు మాట్లాడుతూ పశువులకు మేతగా మినరల్ మిక్చర్ కూడా పెట్టినట్లయితే పశువులు ఆరోగ్యాంగా ఉండ టంతో పాటు పాలదిగుబడి పెరుగుతుందన్నారు.పశువుల వైద్యం నిమిత్తం నియోజక వర్గం స్థాయిలో నిడదవోలులో ల్యాబ్ యర్పాటు చేయడం జరిగిం దన్నారు. పశువులకు ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే వైద్య సిబ్బందిని కలవాలన్నారు. ఈకార్యక్రమంలో పశు వైద్యులు సిబ్బంది గ్రామ సర్పంచ్ నాగరాజు యంపిటిసి వెంకటేశ్వర్లు మాజీ డిసియంయస్ చైర్మన్ రవి వర్మ అతికాల శ్రీను స్థానికులు రైతులు పాల్గొన్నారు.

రేపు పార్టీ శ్రేణులు అనపర్తి రావద్దు

విశాలాంధ్ర - రంగంపేట : అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి ఈనెల 31వ తేదీన అందుబాటులో ఉండరని, వైసీపీ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఆరోజు మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి జన్మ దినోత్సవం పురస్కరించుకొని నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎవరు రావద్దని వ్యక్తిగత పనుల మీద వేరే ప్రాంతానికి వెళు తున్నందున అనపర్తిలో అందుబాటులో ఉండరని తెలపడం జరిగింది.

రిటైల్ రంగంలో సూపర్ బజార్ ఒక బ్రాండ్

పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరంలో రిటైల్ రంగం లో సూపర్ బజార్ ఒక బ్రాండ్ అని పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం కాకినాడ వచ్చిన ఆయన సూపర్ బజార్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన ప్రెసింగి ఆదినారాయణకు శుభాకాంక్షలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడుతూ కాకినాడలో విలువలున్న రిటైల్ విభాగాల్లో సూపర్ బజార్కు ఒక మంచి పేరు ఉందని దాని నిలిపేందుకు స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) తో కలిసి చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే సూపర్ బజార్లో సుమారు 1300 మంది సభ్యత్వం కలిగిన సభ్యులు ఉన్నారని వారందరూ నెలకు కిరాణా ఖర్చులు మాదిరిగా అతి తక్కువలో వెయ్యి రూపాయల లోపుగా కొను గోలు చేసి సంస్థను ప్రోత్సహించాలని సూచించారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాలు చెందిన వస్తు సామాగ్రి సరఫరాలో ముందుగా సూపర్ బజార్ను సంప్రదించి అక్కడ వస్తువులు లేని పక్షంలో బయట కొనుగోలు చేసేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ సూపర్ బజారును వారు సూచించిన మార్గాల్లో పలు రకాలుగా అభివృద్ధి చేసేందుకు ఎనలేని కృషి చేస్తానని చెప్పారు. సూపర్ బజార్ సిబ్బందిని కృష్ణారావు, వనమాడికు ఆదినారాయణ పరిచయం చేశారు.

అఖిల భారత ఆయుర్వేద ఇనిస్టిట్యూట్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ, తొండంగి : కాకినాడ జిల్లా తొండంగి మండలంలోని ఏవీ నగర్ గ్రామంలోని LYFIUS ఫార్మా కంపెనీని ఆయుర్వేద ఇన్నోవేషన్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఆధ్వర్యంలో ఢిల్లీ లోని అఖిల భారత ఆయుర్వేద ఇనిస్టిట్యూట్లో నిర్వహించిన సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని రిమోట్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా తొం డంగి మండలం ఏవి నగర్ గ్రామం నుండి పాల్గొన్న కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఫార్మసీ 135 ఎకరాలలో 2, 500 కోట్ల పెట్టుబడితో సంవత్సరానికి 15వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన LYFIUS ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కోళీ×ఖూ కంపెనీలో యాంటీబయాటిక్ పెన్సిలిన్ జి మెడిసిన్ ఉత్పత్తి చేయ డం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కంపెనీ ద్వారా 2000 మందికి ఉద్యోగాలు లభిస్తాయని, ఇది కాకుండా ఇంకా చాలామందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన అన్నారు.

ఎల్ఐసీ ఏజెంట్ల సమ్మె

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని ఎల్ఐసి కెరీర్ ఏజెంట్ల బ్రాంచ్ ఏజెంట్స్ యూనియన్ అధ్యక్షులు పబ్బినీడి ప్రసాద్ అధ్యక్షతన మహా ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఏజెం ట్లు హాజరైనారు. ఇందులో భాగంగా సీనియర్ ఏజెంట్ కృష్ణమోహన్ మాట్లాడుతూ 1956 నుంచీ మాకు అదే కమీషన్ ఇస్తున్నారు పెంచాల్సిన సమయంలో తగ్గించిన తీరు చాల భాధా కరం అన్నారు. అధ్యక్షులు పబ్బినీడి ప్రసాద్ మాట్లా డుతూ ఆల్ ఇండియా ఏజెంట్ల ఆసోసియేషన్ వారు చెప్పిన విధంగా ముందుకు సాగుతున్నా మని, ఎల్ఐసి ఇప్పుడు తీసుకున్న నిర్ణయాలు దేశ వ్యాప్తంగా ఉన్న 14 లక్షల ×ూ×జ ఏజెంట్లకు, కస్టమ ర్లకూ తీవ్ర నష్టం కలుగుతుందని, వ్యాపారం చేయడం చాల కష్టం అని చిన్న పాలసీలు కట్టే వారికి గొడ్డలి పెట్టు అనీ తెలిపారు. పాలసీదారుడు రెండవ సంవత్సరం వాయిదాని కట్టకపోతే లేదా సరెండర్ చేస్తే మొదటి సంవత్సరం ఏజెంట్కు పే చేసిన పే అవుట్ను తిరిగి రికవరీ చేసే విధానం చాలా దారుణం. ప్రస్తుత పాలసీ దారుడు ఆర్థిక పరిస్థితులను బట్టి అతను కట్టడం జరుగుతుంది. పేమెంట్ కట్టకపోతే మా దగ్గర రికవరీ చేయడం అనేది ఎంతవరకు కరెక్ట్. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2047కి అందరికీ బీమా అనే అనే లక్ష్యంగా పనిచేయాలని కోరారు కానీ మినిమం భీమా రక్షణ రెండు లక్షలు చేయడం వలన గ్రామీణ ప్రాంతాల్లో పాలసీదారులు ప్రీమి యం కట్టలేని పరిస్థితి. ఈ మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి బివి క్రిష్ణ మోహన్, కోశాధికారి కెవిఐఎస్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ ఫణి, వైస్ ప్రెసిడెంట్ నారాయణ, బి నాగేశ్వరరావు, అచ్చితి బాబు, పిహెచ్కె చౌదరి, వైవిఎస్ సతీష్, కెవివిఎస్ ప్రసాద్, పి రామమ్, కె సుధాకర్, రవికుమార్, సురేష్, పలువురు ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

దట్టమైన పొగతో ఉక్కిరిబిక్కిరి

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు పట్టణంలోని డం పింగ్ యార్డు లేక పోలీసు స్టేషన్ కు ఎదురుగా ఉన్న ఎస్సీ కాలనీ రోడ్డు వద్ద వేయడంతో ఆ ప్రాంత మంతా అధ్వానంగా తయారైంది. దీంతో అక్కడ వెదజల్లే దుర్గంధం తో ప్రజలను ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీని నుంచి వచ్చే పొగ సగం పట్టణానికి వ్యాపిస్తోంది. ఈ పొగతో ఊపిరి తీసుకోనివ్వని దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు దశా బ్దంన్నర క్రితం నుంచి ఇదే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో కొన్ని రోజులుగా చెత్త పేరుకుపోయింది. దీంతో కొండలా పెరిగే చెత్తకు నగర పంచాయతీ సిబ్బంది నిప్పు పెడుతున్నారు. మంగళవారం సాయంత్రం పట్ట ణాన్ని పొగకమ్మేస్తూ ప్రజలకు ఊపిరాడకుండా చేసింది. అటు ఎంపీడీఓ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడు తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పోతులూరు చిన్న చెరువు వేలంపాట

దక్కించుకున్న వైసీపీ కార్యకర్త చెక్కపల్లి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రతిపాడు మండలం పోతులూరు గ్రామంలో చిన్న చెరు వుకి నలభై రోజుల క్రితం పంచాయతీ వారు వేలం పాట నిర్వహించగా వైసిపి కార్యకర్తకు వేలంపాట దక్కిందని ఇది కుదరదని మళ్లీ నిర్వహిం చాలని గ్రామంలో కొంత మంది టిడిపి కార్యకర్తలు గ్రామ పంచాయతీ వారిని కోరడంతో మూడవసారి నిర్వ హించారు. ఇది కూడా వైసీపీ కార్యకర్త చెక్కపల్లి నాగేశ్వరరావు వేలంపాట దక్కింది. విశేషమేమి టంటే ఎక్కడైనా వేలం పాట ఒక్కసారి నిర్వహిస్తారని ఇక్కడ మాత్రం మూడుసార్లు నిర్వహించడం ఆశ్చర్యంగా ఉందని గ్రామస్తులు గుసగుసలు ఆడుకుంటున్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

గోదావరిలో మత్స్యకారుడికి విద్యుత్ షాక్

విశాలాంధ్ర - ఐ పోలవరం : విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఐ పోలవరం మండలం రాఘవేంద్ర వారి వృద్ధ గౌతమి గోదావరి నదిలో చేపల వేట చేస్తున్న బలుసుతిప్ప గ్రామానికి చెందిన మల్లాడి శ్రీను విద్యుత్ షాక్కు గురయ్యాడు. సోమవారం సాయంత్రం గోదావరిలో చేపలు వేట చేస్తుండగా చుక్కాని గోదావరిలోకి వాలిన 11 కెవి విద్యుత్ తీగలుకు తగిలి విద్యుత్ షాక్తో తీవ్ర గాయాలు పాలైన మల్లాడి శ్రీనును ఆస్పత్రికి తర లించగా, అక్కడ నుండి అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. గత నెల 25వ తేదీన ఐ పోలవరం మండలం పసు పులంకకు చెందిన మోర్త సాయి కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగి అన్నంపల్లి టోల్ ప్లాజా వద్ద విద్యుత్ అధికారులు మరమ్మత్తులు చేస్తుండగా 11 కెవి లైన్ పై ప్రమాదం జరిగి మరణించాడు. గతంలో జరిగిన విద్యుత్ షాక్ ఘటనలో మురమళ్ళకు చెందిన లైన్మెన్ మాగాపు శ్రీనును విద్యుత్ అధికారులు సస్పెండ్ చేశారు. కానీ మిగతా అధికారులపై శాఖ పరమైన దర్యాప్తు చెయ్యకపోవడం వల్ల మరల విద్యుత్ శాఖలో అదే నిర్లక్ష్యం కొనసాగడం పట్ల ప్రజలు అధికారు లు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకార నాయకులు విద్యుత్ అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రసాభసగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఏలేశ్వ రం : నగర పంచాయితీ కౌన్సిల్ సాధారణ సమావే శం చైర్మన్ అలమండ సత్య వతి చలమయ్య అధ్యక్షతన కమిషనర్ ఎం సత్యనారా యణ మంగళవారం నిర్వ హించారు. ఈ సమావేశంలో కమీషనర్ సత్యనారాయణ ఏకపక్ష ధోరణిపై పలువురు కౌన్సిలర్లు మండిపడ్డారు. నగర పంచాయితీలోవైసిపికి చెందిన కౌన్సిలర్లు తాము ఉండగా టిడిపి ఇన్చార్జిలతో కుమ్మకై ప్రత్యేక ఎజెండాలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. కౌన్సిల్ సభ్యులమైన తమకు ఏ విధమైన సమాచారం లేకుండా కమిషనర్ ఎం సత్యనారాయణ తీరుకు నిరసనగా ఎజెండాలోని అన్ని అంశాలను తిరస్కరించామని వైసిపి కౌన్సిలర్లు బాహటంగా వెల్లడించారు. ఈ క్రమంలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాద ప్రతిపాద నలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా మూడోవ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవిం దు బాబు మాట్లాడుతూ నగర పంచాయతీలో అభివృద్ధికి మేము ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కేవలం కౌన్సిల్ సభ్యులైన తమకు సమాచారం తెలియ కుండా టిడిపి ఇన్చార్జితో ఎజెండా రూపొందించడంపై కేవలం కమీషనర్ సత్యనారాయణ తీరుకి నిరసన తెలుపుతూ ఎజెండాలోని అంశాలు తిరస్కరిం చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శిడగం త్రివేణి, కౌన్సిలర్లు శంకర హైమావతి, దళే కిషోర్, సామంతుల హైమావతి, బదిరెడ్డి వెంకటరమణమ్మ, వాగు బలరాం తదితరులు పాల్గొన్నారు.

గుడ్విల్ ఎన్జీవో ఆధ్వర్యంలో వైద్యశిబిరం

విశాలాంధ్ర - రాజోలు : మండలం లోని శివకోడు కేంద్రం గా పనిచేస్తున్న గుడ్ విల్ ఎడ్యుకేషనల్ & సోషల్ సర్వీస్ సొసైటీ ఎన్జీవో ఆధ్వర్యంలో మంగళవారం శివకోటి ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గుడ్ విల్ సంస్థ డెంటల్ డాక్టర్ సుదీప్తి, డెర్మటాలజిస్ట్ డాక్టర్ సారా సిరిశ్రీ జాషువా, గైనకాలజిస్ట్ డాక్టర్ స్పందన, సైకియాట్రిస్ట్ డాక్టర్ శంకర రెడ్డి, మరియు కంటి సంరక్షణకు సంబంధించిన అనుభవజ్ఞులైన వైద్యులు డాక్టర్ సల్మాన్ రాజుచే హెల్త్ చెకప్ నిర్వహించారు. 546 మంది విద్యార్థులు ఈ క్యాంప్ ద్వారా ప్రయోజనం పొందారు. తమ పిల్లలకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి గుడ్విల్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ పట్టపు శ్యామ్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంస్థ వ్యవస్థాపకుడు & డైరెక్టర్ కందికట్ల చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ తన స్వగ్రామంలో సేవ చేయడం సంతోషంగా ఉంది. ఈ సంస్థ ఆరోగ్యం, విద్య, వృద్ధులకు, వితంతువులకు ప్రత్యేక సంరక్షణ సంక్షేమ రం గాలలో తన సేవలను కొనసాగిస్తుంది అన్నారు. శివకోడు కేంద్రంగా గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నందు విద్యా, ఆరోగ్యం సంబంధిత సోషల్ సర్వీస్ కార్యకలాపాలు ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సమయంలో పేద ప్రజలకు మద్దతునిచ్చింది అన్నారు.కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ ఆదేశాల మేరకు గత నెలలో రాజోలు మండలం శివకోడులో కార్యాలయం ప్రారంభించాం అని తెలిపారు.